

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




5

అయ్యప్పస్వామి మహా పడిపూజలో ముఖ్యఅతిథిగా మంత్రి లోకేష్

# సేవాస్ఫూర్తి, నారీశక్తి..!

## భువనమ్మకు అంతర్జాతీయ గౌరవం

### - ప్రతిష్టాత్మక ఐఓడీ అవార్డుల ప్రదానం






లండన్ (చైతన్యరథం): నిండైన మానవతామూర్తికి ఘన సత్కారం. లక్షలాది మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్న భువనమ్మకు అంతర్జాతీయ స్థాయిలో దక్కిన అరుదైన గౌరవం. ప్రఖ్యాత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) సంస్థ నుంచి సీఎం చంద్రబాబు సాక్షిగా సతీమణి నారా భువనేశ్వరి రెండు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. లండన్‌లోని మే ఫెయిర్ హాలులో యూకే కాలమానం సాయంత్రం 7 గంటలకు అవార్డుల ప్రదాన కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజా సేవ, సామాజిక ప్రభావం అంశాల్లో విశిష్టమైన సేవలు అందించినందుకు భువనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ హోదాలో డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ -2025 అవార్డు అందుకున్నారు. అదే విధంగా హెరిటేజ్ ఫుడ్స్‌కు ఎక్స్‌లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్సు విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డు లభించింది. జాతీయ స్థాయిలో ఎఫ్‌ఎంసీజీ విభాగంలో హెరిటేజ్ ఫుడ్స్‌ను ఎక్స్‌లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్సు గోల్డెన్ పీకాక్ అవార్డుకు ఐఓడి సంస్థ ఎంపిక చేసింది. హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ హోదాలో భువనేశ్వరి గోల్డెన్ పీకాక్ అవార్డును స్వీకరించారు.

దివంగత ఎన్టీఆర్ స్ఫూర్తితో.. సుమారు మూడు దశాబ్దాలుగా పేద ప్రజలకు సాయమందిస్తూ.. వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది ఎన్టీఆర్ ట్రస్ట్. దానికి మేనేజింగ్ ట్రస్టీగా నారా భువనేశ్వరి చూపించిన అంకితభావం, సేవా గుణమే ఇందుకు కారణం. ఈ సేవాభావానికి గుర్తింపుగా ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్‌ట్రస్టీ హోదాలో డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ -2025 అవార్డు భువనేశ్వరిని వరించింది.

అదే విధంగా అత్యంత సమర్థతతో, విలువలకు కట్టుబడి హెరిటేజ్ ఫుడ్స్ సంస్థను నడిపిస్తున్నందుకు ఎక్స్‌లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్సు గోల్డెన్ పీకాక్ అవార్డుకు భువనమ్మ ఎంపికయ్యారు.



### ఏ రంగంలోనైనా ..

## విజన్ ఉంటేనే అభివృద్ధి

- ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, టెక్నాలజీదే భవిష్యత్
- ఏపీకి ఏడాదిలోనే 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- ఐఓడీ నుంచి ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్న నారా భువనేశ్వరికి అభినందనలు
- లండన్‌లో నిర్వహించిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సదస్సులో సీఎం చంద్రబాబు

2

## భ్రమాలోకంలో విహరిస్తూ పిచ్చిమాటలు

### - జగన్‌రెడ్డికి మంత్రి లోకేష్ కౌంటర్



అమరావతి (చైతన్యరథం): తన ముంబై పర్యటనపై జగన్ రెడ్డి వ్యాఖ్యలను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ గట్టిగా తిప్పికొట్టారు. అప్పుడప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే జగన్.. ఎప్పుడూ జనం మధ్య ఉండే మా వైపు ఒక వేలెత్తి చూపిస్తున్నారు. మీ వైపు 4 వేళ్లు చూపుతున్నాయని మర్చిపోతున్నారు. మొంథా తుపాను హెచ్చరిక వచ్చిన నుంచీ సాధారణ పరిస్థితి నెలకొనే దాకా ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు.. చీఫ్ సెక్రటరీ నుంచి విలేజ్ సెక్రటరీ వరకు అంతా ప్రజల చెంతే ఉన్నాం. ప్రజల్ని ఆదుకున్నాం. ఇవన్నీ మీకు తెలియడానికి మీరు ఇక్కడ లేరు. మీది వేరే భ్రమాలోకం. అందులో విహరిస్తుంటే, ఇవన్నీ తెలియవు. నాకు మహిళలంటే గౌరవం, దేశమంటే భక్తి. అందుకే మహిళల వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ చూడటానికి ముంబై వెళ్లాను. కోట్లాది భారతీయులు తలెత్తుకునేలా మహిళా మణులు వరల్డ్ కప్ గెలిస్తే, నేనే గెలిచినంత ఆనందించాను. సొంత తల్లి, చెల్లిని తరిమేసిన మీకు దేశభక్తి, మహిళా శక్తి గురించి ఏం తెలుస్తుందిలే.. అంటూ మంత్రి లోకేష్ చురకలు వేశారు.

## అండగా ఉంటాం..!



- వివిధ సమస్యలపై వచ్చిన వారికి మంత్రి నారా లోకేష్ భరోసా
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ 70వ రోజు ప్రజాదర్బార్
- మంత్రిని కలిసేందుకు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు
- ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వినతులు స్వీకరించిన మంత్రి
- నాలుగు గంటల పాటు దాదాపు 4వేల మందిని పైగా కలిసి సమస్యలు తెలుసుకున్న మంత్రి

3

## జగన్ అంటే.. అబద్ధాలు, మోసాలు, విఫల పాలన



- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ గురించి మాట్లాడే నైతిక హక్కు ఆయనకు లేదు
- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మండిపాటు
- రాష్ట్ర పునర్నిర్మాణానికి చంద్రబాబు-లోకేష్ శ్రమిస్తుంటే తప్పుడు ఆరోపణలు
- రైతులను ఆదుకున్నదెవరో తేల్చుకుందాం
- జగన్‌కు ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలి
- అబద్ధాల రాజకీయాలు చేసే జగన్ కాలం ముగిసింది

8

## 'సాస్కి' నిధులతో.. పల్లె రోడ్లకు మహర్దశ

- గ్రామీణప్రాంతాల రహదారులకు కేంద్రం రూ.2 వేల కోట్లు మంజూరు
- రోడ్లలో నాణ్యతా ప్రమాణాలు తగ్గకూడదు
- నిర్మాణ దశ నుంచి పూర్తయ్యే వరకూ క్వాలిటీ చెక్ చేస్తాం
- ప్రధాని మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకంలో మరో ముందడుగు
- పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం

9



చైతన్యరథం

# ఏ రంగంలోనైనా .. విజన్ ఉంటేనే అభివృద్ధి

- ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, టెక్నాలజీదే భవిష్యత్
- ఏపీకి ఏడాదిలోనే 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- ఐఓడీ నుంచి ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్న నారా భువనేశ్వరికి అభినందనలు
- లండన్‌లో నిర్వహించిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సదస్సులో సీఎం చంద్రబాబు




లండన్ (చైతన్యరథం): రేపటి తరం భవిష్యత్ కోసం సరైన వేదికలను సిద్ధం చేయాల్సిన బాధ్యత పాలకులు, నేటి పారిశ్రామిక వేత్తల మీద ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు అన్నారు. ప్రతిష్టాత్మక ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) సంస్థ చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి రెండు అవార్డులు అందించింది. డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డును నారా భువనేశ్వరి అందుకున్నారు. ప్రజాసేవ, సామాజిక ప్రభావం అంశాల్లో కీలకంగా పని చేసినందుకు గానూ ఈ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును ఆమె అందుకున్నారు. అలాగే హెరిటేజ్ ఫుడ్స్‌కు ఎక్స్‌లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్సు విభాగంలో ప్రకటించిన గోల్డెన్ పీకాక్ అవార్డును ఇదే వేదిక మీద సంస్థ ఎండీ హెూదాలో భువనేశ్వరి అందుకున్నారు. మంగళవారం లండన్‌లో ఈ ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) సంస్థ కార్పొరేట్ ప్రపంచానికి 35 ఏళ్ల సేవను పూర్తి చేసుకున్నందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ప్రతిష్టాత్మక సంస్థగా ఐవోడీ ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచింది. ఇలాంటి సంస్థ నారా భువనేశ్వరి సేవలను గుర్తించడం చాలా సంతోషాన్నిస్తోంది. ఈ అవార్డు దక్కించుకున్న నారా భువనేశ్వరికి అభినందనలు. భారత్, యునైటెడ్ కింగ్‌డమ్ సుదీర్ఘమైన చారిత్రక బంధాన్ని బలోపేతం చేసుకుంటున్నాయి. ఈ ఏడాది జూలై 2025లో ఇరు దేశాల మధ్యా కుదిరిన ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ఓ ముఖ్యమైన మైలురాయి. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు వంటి వాటిల్లో సహకారానికి ఆ ఒప్పందం బలమైన పునాది వేసింది. భారత్ తన 100 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవం నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్షిస్తోంది... ఆ దిశగా అడుగులు వేస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు.

## మారుతున్న కాలానికి అనుగుణంగా విజన్

ప్రపంచంలో రకరకాల మార్పులు వస్తున్నాయి. దానికి అనుగుణంగా ప్రభుత్వాలు కానీ.. వివిధ సంస్థలు కానీ ప్రణాళికల్లోనూ మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉంది. భౌగోళిక, రాజకీయ మార్పులతోపాటు వాతావరణ సంక్షోభాలను అధిగమించాలి... టెక్నాలజీ విసిరే సవాళ్లను ఎదుర్కోవాలి. దీని కోసం దూరదృష్టి, పక్కా ప్లానింగ్ ఉండాలి. 1990లలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ భవిష్యత్తుపై సందేహాలు ఉన్నా... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బిల్ గేట్స్‌ను ఆహ్వానించి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్‌ను స్థాపించేందుకు చొరవ తీసుకున్నాను. ఇప్పుడు, భారతీయులు, ప్రత్యేకించి తెలుగు వారు గ్లోబల్ ఐటీ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాలా వేగంగా విస్తరిస్తోంది. భవిష్యత్ అంతా ఏఐ చుట్టూ తిరిగే సూచనలే కనిపిస్తున్నాయి. దానికి అనుగుణంగా మనం ఆలోచనలు చేయాలి. దీనికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధానాలను... ప్రణాళికలను రూపొందించుకుంటున్నాం. గూగుల్ తన అతిపెద్ద ఏఐ కేంద్రాన్ని అమెరికా వెలుపల విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తోంది. ఇది రాష్ట్రంలో ఇన్నోవేషన్స్, రీసెర్చ్, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి అంశాల అభివృద్ధికి దోహదపడుతుందని ముఖ్యమంత్రి వివరించారు.

టెక్నాలజీతో ప్రజలకు సేవలు

టెక్నాలజీ అనేది ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి ఉపయోగపడేలా ఉండాలి. అలాగే టెక్నాలజీతో మెరుగైన సేవలు అందించేలా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. మేం ఆ దిశగానే ప్రయాణిస్తున్నాం. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌ను తాకిన 'మొంథా' తుఫాను సమయంలో, సాంకేతికత-ఆధారిత, డేటా-డ్రివెన్ రియల్-టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ వల్ల కచ్చితమైన అంచనాలు రూపొందించాం. ప్రిడిక్టివ్ అనలిటిక్స్ ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించాం. పాలనను ప్రజలకు మరింత దగ్గర చేసేలా 700కు పైగా పౌర సేవలను నేరుగా వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తెచ్చాం. భవిష్యత్ సవాళ్లను అధిగమించేలా...యువత నైపుణ్యం సాధించేలా విద్యా సంస్థలు, పారిశ్రామిక వర్గాలు, ప్రభుత్వం కలిసి పరస్పరం సహకరించుకోవాలి. ఏపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను స్థాపించాం. ప్రపంచ మార్పులకు అనుగుణంగా మార్పులు ఉండాలి. ప్రస్తుతం కేవలం 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' సరిపోదు... 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కూడా అవసరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేవలం ఒక్క సంవత్సరంలోనే 120 బిలియన్ డాలర్ల కొత్త పెట్టుబడులను ఆకర్షించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ను ద్వారా దేశ లక్ష్యాలను కూడా ఏపీ పంచుకుంటోంది. కొత్త రాజధాని నగరం అమరావతిని బ్లూ-గ్రీన్ సిటీ నమూనాగా రూపొందించామని సీఎం వివరించారు.

## క్లైమేట్ చేంజ్ ప్రపంచానికి అతిపెద్ద సవాలు

ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న వాతావరణ మార్పులు దేశాలను, పౌరులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ అంశాన్ని దీర్ఘకాలంలో పరిష్కరించుకునే సమయం మనకు లేదు. అత్యవసరంగా అన్ని దేశాలూ పనిచేయాల్సిన సమయం ఆసన్నమైపోయింది. ప్రతికూల వాతావరణాలతో పెనుముప్పు ఎదుర్కొనక ముందే మనం మేల్కోవాల్సి ఉంది. వసుధైక కుటుంబకం అనే భారతీయ భావనతో దేశాలన్నీ కలసి పనిచేయాలి. దేశాలు, భాషలు, సంప్రదాయాలు వేరైనా అంతా కలిసి భూమిపైనే నివసిస్తున్నాం. భవిష్యత్ తరాలకు మెరుగైన పరిస్థితులను కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. దీనికి ప్రభుత్వాలు.. ప్రైవేటు రంగమూ కలిసి పనిచేయాలి. అప్పుడే భావితరం సురక్షితం అవుతుంది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ నుంచి ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్న నారా భువనేశ్వరి, డాక్టర్ కృష్ణప్రసాద్ చిగురుపాటి, ప్రొఫెసర్ పీటర్ బోన్ ఫీల్డ్ , హర్ష్ బీనా ఝువేరీ లకు హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.








# అందరికీ అండగా ఉంటాం

- వివిధ సమస్యలపై వచ్చిన వారికి మంత్రి నారా లోకేష్ భరోసా
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ 70వ రోజు ప్రజాదర్బార్
- మంత్రిని కలిసేందుకు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు
- ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వినతులు స్వీకరించిన మంత్రి
- నాలుగు గంటల పాటు దాదాపు 4వేల మందిని పైగా కలిసి సమస్యలు తెలుసుకున్న మంత్రి





అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం 70వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, కార్యకర్తలు పెద్దఎత్తున పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారి నుంచి వినతులు స్వీకరించారు. నాలుగు గంటల పాటు దాదాపు 4 వేలమందిని పైగా కలిసి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రతి విజ్ఞప్తిని పరిశీలించి సిబ్బందికి అప్పటికప్పుడే పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంత్రి లోకేష్‌కి వచ్చిన విజ్ఞప్తుల్లో కొన్నింటిని చూస్తే..

## వైసీపీ పాలనలో అక్రమ కేసులతో పాటు ఆస్తులు లాగేసుకున్నారు

టీడీపీ కార్యకర్తనైన తనపై వైసీపీ పాలనలో అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు ఆ పార్టీ నేతల ప్రోద్భలంతో తన భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, విచారించి తగిన న్యాయం చేయాలని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం బుడ్డేపుపేట గ్రామానికి చెందిన దనపాన హరికృష్ణ మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. విచారించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

తనకు వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూమిని తప్పుడు పత్రాలతో కబ్జా చేసేందుకు వైసీపీ కార్యకర్త అన్నలదాసు జోసెఫ్ యత్నిస్తున్నారని, విచారించి తగిన న్యాయం చేయాలని గుంటూరు జిల్లా కాకుమాను గ్రామానికి చెందిన మెరిగల రవిబాబు విజ్ఞప్తి చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో అతిథి అధ్యాపకుడిగా పనిచేస్తున్న తనను వైసీపీ హయాంలో విధుల నుంచి తొలగించారని, తిరిగి తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన ఉలిద్ర రవి విన్నవించారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలోని పారామెడికల్ విభాగంలో ఖాళీగా ఉన్న హెల్త్ అసిస్టెంట్ మేల్ పోస్టుల భర్తీకి తగిన చర్యలు తీసుకోవాలని అన్ ఎంప్లాయిస్ పారా మెడికల్ హెల్త్ అసిస్టెంట్(మేల్)అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. టీడీపీ పాలనలో ఎంపీహెచ్ఏ మేల్ పోస్టులను భర్తీ చేశారని, గత కొన్నేళ్లుగా హెల్త్ అసిస్టెంట్ మేల్ పోస్టులకు సంబంధించి ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

శ్రీశైలం ఐటీడీఏ (పీటీజీ) చెంచు ప్రాజెక్ట్ కార్యాలయం పరిధిలోని ప్రకాశం జిల్లా అటవీ ప్రాంతంలోని గిరిజన చెంచు, ఆదివాసి గూడేల్లో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నూతన పాఠశాలల మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని నల్లమల గిరిజన చెంచు (పీటీజీ) సంక్షేమ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఏపీ జెన్ కో, ట్రాన్స్ కో, డిస్కమ్స్ లో పనిచేస్తున్న సుమారు 23,500 మంది కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. వేతన సవరణ చేయడంతో పాటు ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి తీవ్ర అనారోగ్యం పాలైన తనకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్యసాయం అందించి ఆదుకోవాలని చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం కన్నికాపురం గ్రామానికి చెందిన కె.ప్రకాశ్ బాబు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలో సైన్స్, ఆర్ట్స్, ఒకేషనల్ కోర్సులతో కూడిన ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతానికి చెందిన బి.ఎమ్ కిషోర్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదివేందుకు విద్యార్థులు సుదూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లిలో విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన గరిమెళ్ల అనిల్ కుమార్..మంత్రి లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. విజయవాడ-విసన్నపేట ఆర్ అండ్ బీ రోడ్డును ఆక్రమించి ఆక్రమణదారులు భారీ కట్టడాలు నిర్మిస్తున్నారని, అక్రమ నిర్మాణాలు తొలగించాలని అధికారులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.















## సీఎం చంద్రబాబుతో లండన్‌లో

# భారత హై కమిషనర్ భేటీ



లండన్ (చైతన్యరథం): లండన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూకేలో భారత హై కమిషనర్ విక్రమ్ దొరైస్వామి మంగళవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. యూకేలోని వివిధ యూనివర్సిటీలు ఏపీతో నాలుగు అంశాల్లో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకునే అంశంపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. ఏపీలో ఆయా యూనివర్సిటీ కేంద్రాలను ప్రారంభించే అంశాన్ని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. కేంద్రం సహకారంతో జాయింట్ వెంచర్లు ఏర్పాటు చేసుకునే అంశంపైనా వీరిద్దరూ చర్చించారు. అక్కడి యూనివర్సిటీలు ఇక్కడి విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకునే అంశంపై, అలాగే యూనివర్సిటీలు, విద్యాసంస్థల మధ్య విద్యార్థుల ఎక్స్ఛేంజ్ అంశం గురించి, లైఫ్ సైన్సెస్, బయో జెనెటిక్స్, ఖనిజాల వెలికితీత, మెటల్స్ అంశాల్లో ఏపీ.. యుకె యూనివర్సిటీల మధ్య భాగస్వామ్యాల ఏర్పాటు గురించి సీఎం చంద్రబాబు చర్చించారు. అలాగే ఏఐ, సెమీ కండక్టర్, స్పేస్ టెక్నాలజీ, కోర్ ఇంజనీరింగ్, మెరైన్ ఇండస్ట్రీ 4.0లో సహకారం గురించి కూడా ఇరువురు మధ్యా చర్చలు జరిగాయి.

## తిరిగి వెళుతూ మరోసారి మంత్రి లోకేష్ ప్రజాదర్బార్



అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఉదయం నాలుగు గంటలపాటు ప్రజాదర్బార్ నిర్వహించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. రాత్రి సమయంలో తిరిగి వెళుతూ మరోసారి ప్రజాదర్బార్ నిర్వహించారు. సుమారు 500మంది వరకు ప్రజలను కలిసి విజ్ఞప్తులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.



## ఏ మొఖం పెట్టుకుని పరామర్శకు వెళతారు



- గత ప్రభుత్వంలో రైతులను జగన్ మోసగించారు
- వారికి ముందు క్షమాపణ చెప్పి పరామర్శకు వెళ్లాలి
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు


పాలకొల్లు(చైతన్యరథం): జగన్ అధికారంలో ఉన్నప్పుడు రైతులను అన్ని విధాలా దగా మోసం చేశాడని, నేడు పరామర్శకు రావాలంటే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో కట్టు కాలువ, యలమంచిలి లంక గ్రామాల్లో తుఫాన్‌తో నష్టపోయిన మత్స్యకార కుటుంబాలను పరామర్శించారు. తుఫాను ప్రభుత్వ సాయంగా మత్స్యకార కుటుంబాలకు 50 కిలోల బియ్యం, 5 రకాల నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు రైతులను అన్యాయం చేసిన జగన్ ఏ మొఖం పెట్టుకుని పరామర్శకు వెళతారని ప్రశ్నించారు. గత ఐదేళ్లు వ్యవసాయ శాఖను మూసి వేసి పంటల బీమా ప్రీమియం చెల్లించకుండా మోసగించారని మండిపడ్డారు. ఆనాడు అసెంబ్లీలో ఫ్లోర్ వద్ద ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నిరసన తెలిపితే అర్ధరాత్రి 12 గంటలకు చెల్లించిన విషయం అందరికీ తెలుసునన్నారు. జగన్ ముఖ్య మంత్రిగా తుఫాను, భారీ వర్షాల సమయంలో రోడ్డుపై భారీకేడ్లు, పరదాలు, రెడ్ కార్పెట్, టెంట్లు వేసుకుని పంట నష్టాన్ని పరిశీలించారు. అది కూడా రైతులు తమ కష్టం చెప్పుకోవాలంటే 30 యాక్ట్, 144 ఆంక్షలు, కేసులు ఎదుర్కోవలసి వచ్చేదన్నారు. ఇటువంటి విచిత్రం భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే ఉండదు. అధికారంలో ఉన్నప్పుడు కష్టాల్లో ఉన్న రైతులను పలకరించేందుకు కూడా మనసు రాలేదన్నారు. గత ప్రభుత్వంలో వ్యవసాయ శాఖను మూసివేసి రైతులను దగా మోసం చేశాడు. ఇన్‌పుట్ సబ్సిడీ హెక్టార్‌కు రూ.20వేలు ఉండగా రూ.16 వేలుకు తగ్గించిందని, వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీని అమలు చేయ లేదన్నారు. జగన్ రైతు వ్యతిరేకి కాబట్టే వ్యవసాయంలో రైతుల భాగస్వామ్యం లేకుండా సాగునీటి సంఘాల ఎన్నికలను రద్దు చేస్తే కూటమి ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించింది. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20వేలు అందిస్తున్నాం.

గత ప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యాన్ని కూడా స్వేచ్ఛగా అమ్ముకునేందుకు అవకాశం లేకుండా ఇతర ప్రాంతాల రైస్ మిల్లులకు పంపడంతో వారం పదిరోజులు ఎండ వాన తిండి తిప్పలు లేకుండా పడిగాపులు పడాల్సి వచ్చేది.నేడు కూటమి ప్రభుత్వంలో రైతుల స్వేచ్ఛగా ఇష్టంవచ్చిన రైస్ మిల్లు వద్ద ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. వారికి 24 గంటల్లో సొమ్ములు జమవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తుఫాన్ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడంతో పాటు నష్టపోయిన తుఫాన్ బాధితులు, మత్స్యకారులు, చేనేత వర్గాలకు పెద్దఎత్తున సాయం అందించి ఆదుకుంటుందని, అటువంటి మంచి ప్రభుత్వానికి ఎప్పుడూ అండగా నిలవాలని కోరారు.

## దార్శనిక పారిశ్రామికవేత్త

## గోపీచంద్ హిందుజా మృతి బాధాకరం

### - సీఎం చంద్రబాబు సంతాపం



అమరావతి (చైతన్యరథం): హిందూజా గ్రూప్ చైర్మన్ గోపీచంద్ పి. హిందుజా మరణం పట్ల సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దార్శనిక పారిశ్రామికవేత్త గోపీచంద్.. హిందుజా గ్రూప్ ప్రపంచ వ్యాప్తంగా పలు రంగాలకు విస్తరించటంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. 1984లో గల్ఫ్ ఆయిల్‌ను కొనుగోలు చేయడం నుండి అశోక్ లేలాండ్ పునరుద్ధరణ వరకు ఆయన నాయకత్వంలో ఎన్నో మైలురాయి విజయాలు సాధించారు. విద్యుత్, మౌలిక సదుపాయాల రంగాల్లోకి హిందుజా గ్రూప్ ప్రవేశానికి కూడా ఆయన మార్గనిర్దేశం చేశారు. ఆయన కుటుంబం, స్నేహితులు, మొత్తం హిందూజా గ్రూప్‌నకు హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నానన్నారు. ఆయన వారసత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉండాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఏపీని ప్రపంచ పర్యాటక వేదికపై నిలుపుతాం

- అంతర్జాతీయ స్థాయి గుర్తింపే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్రంలో విస్తృత అవకాశాలు.. పెట్టుబడులతో రండి
- వరల్డ్ ట్రావెల్ సమ్మిట్‌లో మంత్రి కందుల దుర్గేష్
- ట్రావెల్, టూరిజం కంపెనీల ప్రతినిధులతో సమావేశం
- భారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్టాల్ ప్రారంభం

అమరావతి(చైతన్యరథం): అంతర్జాతీయవేదికపై ఏపీ పర్యాటక ఖ్యాతిని వివరించామని, ఏపీని గ్లోబల్ టూరిజం మ్యాప్‌పై సగర్వంగా నిలబెడతామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. లండన్‌లోని ఎక్సెల్ లండన్ వేదికగా నవంబరు 4 నుంచి 6వరకు జరుగుతున్న వరల్డ్‌ట్రావెల్ మార్కెట్ - 2025 ఎగ్జిబిషన్‌లో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటకశాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్‌లు పాల్గొని రాష్ట్ర పర్యాటక వాణిని వినిపించారు. తొలిరోజు మంత్రి కందుల దుర్గేష్ సారథ్యంలోని బృందం బిజీ బిజీగా గడిపింది. తొలుత భారత పర్యాటక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌ను డిప్యూటీ హైకమిషనర్, దేశంలోని వివిధరాష్ట్రాల పర్యాటక మంత్రులతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం రాష్ట్రసంస్కృతి ప్రతిబింబించేలా కూచిపూడి నృత్యంతో ఏపీ పర్యాటక స్టాల్‌ను అక్కడి ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. వరల్డ్ ట్రావెల్ మార్కెట్ వేదికగా ఏర్పాటు చేసిన ఏపీ స్టాల్‌ద్వారా రాష్ట్రంలోని ప్రకృతి సహజ సిద్ధప్రదేశాలు,చారిత్రాత్మక కోటలు, సుదీర్ఘమైన తీరప్రాంతం, వారసత్వ సంపదను ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిపేలా వరల్డ్ ట్రావెల్ మార్కెట్ వేదికగా ప్రచారం కల్పించారు.అదేవిధంగా దాదాపు 20కిపైగా అంతర్జాతీయ టూర్ ఆపరేటర్లు, హోటల్స్ ప్రతినిధులు, మైస్ ఇన్వెస్టర్లు, ప్రఖ్యాత ట్రావెల్ మ్యాగజైన్స్ యజమానులు, మీడియా బ్లాగర్స్, అడ్వెంచర్ ట్రావెల్ కంపెనీలు, టైలర్ మేడ్ ట్రావెల్ కంపెనీ, ఆన్‌లైన్ ట్రావెల్ మీడియా,టూరిజం బోర్డులు, కృతి రిటైల్ వెంచర్స్ ఎల్ఎల్‌పీతో విడివిడిగా సమావేశమై రాష్ట్ర పర్యాటక రంగంలో ఉన్న పెట్టుబడులకు ఉన్నవిస్తృత అవకాశాలను, ఏపీ పర్యాటక రంగ ప్రత్యేకతలను వివరించారు. ఏపీ స్టాల్‌కు వచ్చిన అంతర్జాతీయ ప్రతినిధులకు ఏపీ సంస్కృతి ప్రతిబింబించేలా కూచిపూడి నృత్యంతో స్వాగతం పలికి అరకు కాఫీని అందజేశారు. ఆంధ్రా ఫేమస్ పూతరేకులు రుచి చూపించారు. జీఐ ట్యాగ్ పొందిన ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలను ప్రదర్శించి వాటి ప్రత్యేకతలను, తయారీ విధానాన్ని వివరించారు. పలువురికి వాటిని బహుమతులుగా అందించారు. అనంతరం అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో మాట్లాడి రాష్ట్ర పర్యాటక రంగంలో తీసుకు వచ్చిన నూతన పాలసీ, పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పన తదితర వివరాలను వెల్లడించి ఏపీలో పర్యాటక పెట్టుబడులను ఆహ్వానించారు.మంత్రి దుర్గేష్ భేటీ అయిన వారిలో పికాక్ టూర్ కంపెనీ సీఈవో కన్నన్ శివనాథన్, రష్యాతో పాటు వివిధ దేశాలకు చెందిన అంతర్జాతీయ ట్రావెల్ ఎగ్జిబిటర్లు, మైనా ట్రావెల్ ఎండీ, మైస్ ఇన్వెస్టర్లు, 500 హోటల్స్ చైన్ యాజమాన్యం, సిగ్నేచర్ హాస్పిటాలిటీ గ్రూప్ సీఈవో రమేశ్ అరోరా, రాజస్తాన్ ఉప ముఖ్యమంత్రి తదితరులు ఉన్నారు. అనంతరం భారత్ హై కమిషనర్ ఏర్పాటు చేసిన డిన్నర్‌లో పాల్గొన్నారు.









### అయ్యప్పస్వామి మహా పడిపూజలో

# ముఖ్యఅతిథిగా మంత్రి లోకేష్

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మహా పడిపూజ కార్యక్రమాన్ని మంత్రి ఆసక్తిగా వీక్షించారు. స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మధు నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవానీలతో పాటు పెద్దఎత్తున భక్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.







చైతన్యరథం

# భువన విజయం!

ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) యూకే.. డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును గతంలో భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ ఛైర్మన్ గోపీచంద్ హిందూజా, ఆదిత్య బిర్లా గ్రూప్ కమ్యునిటీ ఇన్షియేటర్స్ ఛైర్ పర్సన్ రాజశ్రీ బిర్లా వంటి ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులు అందుకున్నారు. ఆ జాబితాలో ఇప్పుడు నారా భువనేశ్వరి పేరు చేరటం రాష్ట్రానికి గౌరవం, దేశానికి గర్వకారణం.

నారా భువనేశ్వరి.. కేవలం అన్న నందమూరి తారక రామారావు కుమార్తెగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణిగా, మంత్రి నారా లోకేష్ మాతృమూర్తి గానే కాకుండా హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ, వైస్ చైర్‌పర్సన్, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా అందరికీ సుపరిచితురాలు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకుల్లో, క్లిష్ట పరిస్థితులలో చంద్రబాబుకి అండగా.. కుటుంబానికి బలమైన పునాదిగా నిలబడ్డారు. స్వయంకృషితో ఎదిగిన వ్యాపారవేత్తగా, నిస్వార్థ సేవకురాలిగా ఎంతోమంది మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి నారా భువనేశ్వరి.

స్కిల్ డెవలప్మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ సమయంలో ఆమె చూపిన సంయమనం, ధైర్యం కుటుంబానికి, పార్టీ కార్యకర్తలకు ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చింది. చంద్రబాబే స్వయంగా పలు సందర్భాల్లో ఆమె గురించి మాట్లాడుతూ, ఆమె తన వెనుక కాకుండా తనకంటే ఎన్నో మైళ్ళ ముందుండి తనకు, తన లక్ష్యాలకు స్ఫూర్తినిస్తారని ప్రశంసించారు. తన జీవితానికి ఆమె వెలుగని స్వయంగా చంద్రబాబు పేర్కొనడం భువనేశ్వరి మద్దతు ఎంత కీలకమో తెలియచేస్తోంది.

సాధారణంగా ఆమె రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ 2019-24 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ, కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు ఆమె నేరుగా రంగంలోకి దిగి మద్దతుగా నిలిచారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ తర్వాత ఆమె చేపట్టిన "నిజం గెలవాలి" యాత్ర ముఖ్యమైనది. ఈ యాత్ర ద్వారా ఆమె రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి చంద్రబాబు అక్రమ అరెస్టు అనంతర పరిణామాల నేపథ్యంలో కలత చెంది, గుండె పగిలి మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు కార్యకర్తలు, అభిమానుల ఇళ్లకు వెళ్లి బాధిత కుటుంబీకులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, ఆయా కుటుంబాల్లో ధైర్యం నింపే విధంగా 6 నెలల సమయంలో 14 విడతల్లో 47 రోజులపాటు 150 పైబడి ప్రసంగాలతో ప్రజల్లో చైతన్యం నింపారు. 25 లోక్‌సభ స్థానాల పరిధిలోని 95 నియోజకవర్గాల్లో 194 బాధిత కుటుంబాలను సందర్శించారు. అందుకోసం ఆమె రాష్ట్రవ్యాప్తంగా 8,500 కిలోమీటర్లు ప్రయాణించారు. 203 మంది కార్యకర్తల కుటుంబాలను ఓదార్చారు. ఒక్కో కార్యకర్త కుటుంబానికి 3 లక్షల ఆర్థిక సాయం అందించారు.

నారా భువనేశ్వరి హెరిటేజ్ ఫుడ్స్ స్థాపన, అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. ఆమె కేవలం వ్యాపారవేత్త గానే కాకుండా, సామాజిక సేవలో ఎంతో మంది మహిళలకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ సంస్థ 1992లో నారా చంద్రబాబు నాయుడు స్థాపించినప్పటికీ ఆయన రాజకీయాల్లో తీరిక లేకుండా ఉన్నందున హెరిటేజ్ ఫుడ్స్ బాధ్యతలను భువనేశ్వరి ముందుండి నడిపించారు. ఆమె కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నారు. ఆమె పర్యవేక్షణలో హెరిటేజ్ ఫుడ్స్, పాల ఉత్పత్తులు, పౌల్ట్రీ, రిటైల్ రంగాల్లో ఘనంగా విస్తరించింది. సంస్థను కేవలం ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా వివిధ రాష్ట్రాలకు విస్తరించడంలో, సంస్థను పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చటంలో ఆమె కృషి ఎంతో ఉంది.



నాణ్యత, సరఫరా గొలుసు నిర్వహణలో కచ్చితమైన ప్రమాణాలను పాటించేలా చేసి హెరిటేజ్ బ్రాండ్‌కి విశ్వసనీయత పెరిగేలా చేశారు.

వ్యాపార రంగంలో మహిళలు అడుగు పెట్టడమే ఒక పెద్ద సవాలు.. అటువంటి పరిస్థితుల్లో నారా భువనేశ్వరి ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాల్సిన ఆవశ్యకత గురించి చెబుతూ మహిళలు తమ గౌరవం కోసం ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఉండాలని ఎప్పుడూ చెబుతుంటారు. ప్రముఖ రాజకీయ నాయకుడి కుమార్తెగా, మరొక రాజకీయ నాయకుడు సతీమణిగా ఆమెపై అంచనాలు భారీగా ఉండేవి. ఈ గుర్తింపును దాటి కేవలం తన వ్యాపార దక్షతతోనే విజయం సాధించానని నిరూపించుకోవటం ఆమె సమర్థతకు నిదర్శనం. చంద్రబాబు నాయుడు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా ఉన్నప్పుడు కొన్నిసార్లు వ్యాపార నిర్ణయాలపై రాజకీయ విమర్శలు, ఒత్తిళ్లు ఎదురయ్యాయి. ఈ విమర్శలకు దీటుగా స్పందిస్తూ, సవాళ్లను ఎదుర్కొంటూ.. సంస్థను లాభదాయకంగా నడిపించారు.

ప్రధానంగా పురుషులు ఆదిపత్యం వహించే వ్యాపార రంగంలో, ముఖ్యంగా అగ్రికల్చర్, డెయిరీ వంటి రంగాలలో ఒక మహిళగా సంస్థను విజయవంతంగా ముందుండి నడిపించడం, ఉద్యోగులు, వాటాదారుల నమ్మకాన్ని పొందటం ఆమె కృషికి, సామర్థ్యానికి నిదర్శనం. దీనిపై ఆమె స్వయంగా మాట్లాడుతూ మొదట్లో ఇంటి నుంచి బయటకు రావాలంటే భయపడేదాన్నని, కానీ తనకు తాను ధైర్యం చెప్పుకున్నప్పుడే విజయం సాధించగలిగానని చెప్పారు. ఈ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని హెరిటేజ్ ఫుడ్స్‌ను ఒక ప్రతిష్టాత్మక బ్రాండ్‌గా మార్చటంలో ఆమె ముఖ్యపాత్ర పోషించారు. ఆమె ప్రయాణం మహిళా పారిశ్రామికవేత్తలకు గొప్ప స్ఫూర్తినిస్తుంది.

వ్యాపార రంగంలోనే కాదు సామాజిక సేవా రంగంలో కూడా ఆమె గొప్ప మనసు చాటుకున్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆమె విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. రాజకీయాలకు దూరంగా ఉంటూ కేవలం మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో ఆమె చేస్తున్న కృషి అనేక మందికి ఆదర్శంగా నిలుస్తోంది. విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి ప్రధానమైన ఈ మూడు సామాజిక సేవా రంగాల్లో ఆమె దృష్టి కేంద్రీకృతమైంది. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు, పార్టీలో పనిచేస్తూ అసువులు బాసిన కార్యకర్తల పిల్లలకు ఉచితంగా విద్య అందించే విధంగా విద్యాసంస్థలను నిర్వహిస్తున్నారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాలలో పాల్గొంటూ, విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని, కష్టపడితేనే విజయం సొంతమవుతుందని ప్రేరణ ఇస్తున్నారు. పేదరికం లేని సమాజం కోసం విద్య పునాది అని నమ్ముతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ పనిచేస్తుందని ఆమె పలుమార్లు పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి తక్షణ సహాయం అందించడంలో ఎన్టీఆర్ ట్రస్ట్ కీలక పాత్ర పోషిస్తోంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నిరాశ్రయులైన పేద ప్రజలకు ఆహారం, తాగునీరు, మందులు అందిస్తూ సేవాభావం చాటుకుంటున్నారు.

కోవిడ్-19 విపత్తు సమయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ అందించిన సేవలు గణనీయమైనవి. నిపుణులైన వైద్యులతో ఆన్‌లైన్ వైద్య సేవలు అందించారు. నిరాశ్రయులకు, కరోనాతో మరణించిన వారి కుటుంబాలకు అండగా నిలిచి అనాధలకు అంత్యక్రియలు నిర్వహించారు. 24/7 కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి అత్యవసర సమయంలో ప్రజలకు భరోసా ఇవ్వడం, అవసరమైన వారికి ఉచితంగా వైద్యం, మందులు, ఆక్సిజన్ సిలిండర్లు ఏర్పాటు చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తరచూ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ రక్త కొరతను తగ్గించడానికి బ్లడ్ బ్యాంకులు ఏర్పాటుచేసి ఎంతోమందిని ఆదుకుంటున్నారు. పేదల కోసం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నారు. న్యూట్రిఫుల్ ఫిట్ కార్యక్రమం ద్వారా ఆరోగ్యం, వెల్‌నెస్‌లో డిజిటల్ యాప్ ద్వారా మార్పులు తీసుకురావడానికి విశేష కృషి చేస్తున్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 'సుజల' కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు తక్కువ ధరకు శుద్ధి చేసిన తాగునీటిని అందిస్తున్నారు. నారా భువనేశ్వరి సేవా సిద్ధాంతం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఉంటుంది. మతం కంటే మానవత్వం గొప్పది అని ఆమె దృఢంగా విశ్వసిస్తారు. ట్రస్ట్ కార్యక్రమాలని ఇదే ప్రాతిపదికన నిర్వహిస్తారు.

ఆమె నిబద్ధత, నిజాయితీకి గుర్తింపుగా సామాజిక సేవ, కార్పొరేట్ గవర్నెన్స్‌లో కృషికి గాను పలు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. 2017 లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) యూకే.. గోల్డెన్ పీకాక్ అవార్డు, 2025లో SKOCH గ్రూప్ ఇండియా వారి స్కోచ్ అవార్డు అందుకున్నారు. లండన్‌లో ఈ నెల 4న జరిగిన గ్లోబల్ కన్వెన్షన్ 2025 కార్యక్రమంలో నారా భువనేశ్వరికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్ సంస్థ ఆమెకు డిస్టింగ్విష్ట్ ఫెలోషిప్ అవార్డుతో పాటు గోల్డెన్ పీకాక్ అవార్డ్ ఫర్ ఎక్సలెంట్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ అవార్డులతో సత్కరించారు. ప్రజాసేవ, సామాజిక ప్రభావం నాయకత్వం వంటి అంశాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులకు ప్రతి సంవత్సరం ఇది అందజేస్తారు.

నారా భువనేశ్వరి జీవితం కేవలం ఒక వ్యక్తికి సంబంధించినది కాదు. ఆమె ప్రయాణం తెలుగునాట 3 తరాల అనుబంధానికి, రెండు ప్రముఖ కుటుంబాల వారసత్వానికి అద్భుతమైన మహిళా నాయకత్వానికి ప్రతీక. అన్న నందమూరి తారక రామారావు ఆశయాలను అందిపుచ్చుకున్న తనయగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అండగా నిలిచిన సతీమణిగా, యువ నాయకుడు, మంత్రి లోకేష్‌కి స్ఫూర్తినిచ్చిన మాతృమూర్తిగా, కోడలు నారా బ్రాహ్మణికి మార్గదర్శిగా, ముద్దుల మనవడు దేవాన్ష్‌కు ఆప్యాయత పంచే నాయనమ్మగా భువనేశ్వరి ప్రతి పాత్రలోనూ తన వ్యక్తిత్వాన్ని, నిబద్ధతను చాటుకుంటున్నారు.

ఒకవైపు హెరిటేజ్ ఫుడ్స్ ద్వారా వ్యాపార రంగంలో విజయాన్ని సాధిస్తూ, మరోవైపు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా లక్షలాది మందికి విద్య, వైద్యం అందిస్తూ సామాజిక సేవకు అంకితమయ్యారు. వ్యక్తిగత జీవితంలో కుటుంబానికి ధైర్యాన్నిస్తూ సామాజిక జీవితంలో తన సేవా సంకల్పంతో ప్రజల హృదయాలను గెలుచుకున్న నారా భువనేశ్వరి నేటి తరానికి ఆదర్శప్రాయురాలు, తెలుగు రాజకీయ, వ్యాపార రంగాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన బహుముఖ స్ఫూర్తి ప్రదాత అనటంలో ఎటువంటి సందేహం లేదు.

- ఎస్.పి.సాహెబ్
టీడీపీ అధికార ప్రతినిధి

# వ్యవసాయరంగంలో వైసీపీ ప్రభుత్వం VS కూటమి ప్రభుత్వం

| అంశం | వైసీపీ వైఫల్యాలు (2019-24) | కూటమి చర్యలు (2024-25) |
|---|---|---|
| వ్యవసాయ వృద్ధి రేటు | 2019-24లో వ్యవసాయ వృద్ధి రేటు 10.22%కి పడిపోయింది (2014-19లో 16.6%తో పోలిస్తే). | 2024-25లో 15.41% వృద్ధి రేటుతో రూ.5,17,482 కోట్ల జీవీఏ సాధించింది.<br>2025-26కి 16.74% వృద్ధి రేటుతో రూ.6,02,728 కోట్ల జీవీఏ లక్ష్యం. |
| ధాన్యం కొనుగోళ్లు | 2023-24లో ఖరీఫ్, రబీలో కలిపి కేవలం 48 లక్షల టన్నుల ధాన్యం కొని, రూ 6 వేల కోట్లు మాత్రమే రైతులకు చెల్లించారు.<br>రూ.1,674 కోట్ల బకాయిలు పెట్టి రైతులకు అన్యాయం.<br>3 నెలల వరకు ధాన్యం నగదు జమ చేయలేదు. | 2024-25లో 55.79 లక్షల టన్నుల ధాన్యాన్ని రూ.12,857.59 కోట్ల విలువతో 7.68 లక్షల మంది రైతుల నుండి కొనుగోలు.<br>అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే రూ1674 కోట్ల బకాయిలు జమ చేసింది.<br>ధాన్యం నగదు 48 గం.ల్లోనే రైతు అకౌంటలో జమచేయడమైంది. |
| అన్నదాత సుఖీభవ | రైతు భరోసాకు రాష్ట్ర నిధులు రూ.7,500 మాత్రమే ఇచ్చింది. | అన్నదాత సుఖీభవకు రాష్ట్ర నిధులు రూ.14వేలు, మొదటి విడతగా రూ.3,174.43 కోట్లు. |
| కౌలు రైతుల లబ్ధి | కేవలం 1.43 లక్షల కౌల రైతులకు రైతు భరోసా వర్తింపు. వీరికి కేవలం రాష్ట్ర నిధులు రూ.7,500 మాత్రమే ఇచ్చారు. | 2024-25 లో 9.13 లక్షల సీసీ ఆర్సీ కార్డులో కౌలు రైతులకు మంజూరు. 2024-25లో 10 లక్షల కార్డుల మంజూరు లక్ష్యం<br>ఈ పంట నమోదు పూర్తయిన తరువాత కౌలు రైతుల డేటా ధృవీకరణ చేసి రబీ పంట కాలంలో మొదటి విడత అన్నదాత సుఖీభవ రూ.10వేలు ఇవ్వబడుతుంది.<br>రెండోవిడత మరో రూ.10వేలుతో కలిపి రూ.20 వేలు రాష్ట్ర నిధుల నుండి ఇవ్వబడును. |
| ప్రకృతి వైపరీత్యాలు - ఇన్పుట్ సబ్సిడీ | విపత్తులో జగన్ క్షేత్రస్థాయి పర్యటనలు లేవు.<br>గాలిలోనే మొక్కుబడి పర్యటనలు. రైతులకు ఇచ్చిన ఇన్ పుట్ సబ్సిడీ రూ.1612 కోట్లు మాత్రమే.<br>9 తుఫాన్లల్లో రైతులు 20వేల కోట్లు పంట నష్టపోయారు.<br>అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 42 మంది ప్రాణాలు పోవడానికి జగన్ నిర్లక్ష్యమే కారణం. | 2024-25 ఒక్క ఏడాదిలోనే 2.07 లక్షల రైతులకు రూ. 310.30 కోట్ల సబ్సిడీ %DBT% ద్వారా.<br>వరి నష్టపరిహారం : చంద్రబాబు రూ.20వేలు ఇవ్వగా జగన్ రెడ్డి రూ.17,000 కు తగ్గించారు. దీని తిరిగి చంద్రబాబు కూటమి ప్రభుత్వం రూ.25,000కి పెంచారు. |
| పంటల బీమా పథకం | రూపాయికి బీమా అనిచెప్పి 3 ఏళ్లపాటు ప్రీమియం చెల్లించకుండా మోసం.<br>అసెంబ్లీలో అబద్ధాలు చెప్పి, చంద్రబాబు నిరసన తర్వాత జీవో విడుదల చేసి రూ.590 కోట్లు జమ.<br>మూడేళ్లపాటు రాష్ట్ర వాటా ఎగగొట్టిందని లోక్ సభలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ (29-07-2025) ప్రకటించారు. | 2024-25లో ఈ-పంట ఆధారంగా ఉచిత బీమా, రబీ 2024-25 తక్కువ ప్రీమియంతో బీమా. కేంద్రం-రాష్ట్రం సబ్సిడీ భరిస్తాయి. అన్ని ప్రధాన పంటలకు బీమా వర్తిస్తుంది. ఇప్పటికే 95% ఈ క్రాప్ నమోదు. నవంబరు 12 లోపు మిగతా 5 % పూర్తి. |
| మద్దతు ధరలు | పండించిన పంటలకు మద్దతు ధరలు లేక రైతులు రోడ్డున పడే పరిస్థితులు ఎదురైనాయి. | మామిడి -రూ.260 కోట్లు, పొగాకు రూ.273 కోట్లు, కోకో - రూ.14 కోట్లు, కాఫీ - రూ.50/కేజీ, (ఎకరానికి రూ.5వేలు), మిర్చి - రూ.130 కోట్లు, టమాటా-రూ.12 కోట్లు, ఉల్లి- రూ.12/కిలో,రూ100కోట్లు |
| రాయలసీమ - డ్రిప్ ఇరిగేషన్ | డ్రిప్ ఇరిగేషన్ ఆపివేత, రాష్ట్రం ర్యాంకు 1 నుంచి 4కు పడిపోయింది. | డ్రిప్ ఇరిగేషన్ పునరుద్ధరణ, ఎస్సీ/ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ, ఇతరులకు 50-90% సబ్సిడీ.<br>కోటి ఎకరాల ఉద్యాన సాగు లక్ష్యం. |
| రైతు ఆత్మహత్యల ఎక్స్గ్రేషియా | రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలో 3వ స్థానం. కౌలు రైతులు 2వ స్థానం.<br>జగన్ పాలన 2024 జూన్ లోపు 6 నెలల్లో 213 మంది ఆత్మహత్య చేసుకున్నారు.<br>మానవహక్కుల నివేదిక, రైతు స్వరాజ్య వేదిక నివేదిక ప్రకారం ఇదేళ్లలో 212 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.<br>అంటే ఏడాదికి సరాసరి 400 మంది రైతులు ఆత్మహత్యలు జరిగాయి. | జూన్ 2024 తర్వాత కూటమి పాలనలో 16 నెలల్లో 128 మంది రైతు ఆత్మహత్యలు జరిగాయి.<br>అంటే ఏడాదికి 100 లోపుకే తగ్గించడమైనది. |
| వడ్డీలేని రుణాలు & పావలా వడ్డీ | లక్షపైన.. రూ.3 లక్షల వరకు రుణాలపై చంద్రబాబు అమలు చేసిన పావలా వడ్డీ పథకాన్ని రద్దు చేశారు.<br>ఐదేళ్లలో (2019-24) మధ్య సున్నా వడ్డీకి ఖర్చు చేసింది కేవలం రూ. 283 కోట్లే.<br>2014-19 మధ్య సున్నా వడ్డీ & పావలా వడ్డీకి చంద్రబాబు ఖర్చు చేసింది రూ.1719 కోట్లు. | 1 లక్ష వరకు సున్నా వడ్డీ రుణాలు<br>1 లక్ష నుండి 3 లక్షల వరకు పావలా వడ్డీతో రుణాలు తిరిగి ప్రవేశ పెట్టారు.<br>2025 - 26 బడ్జెట్‌లో రూ.250 కోట్లు కేటాయింపు. |

# జగన్ అంటే.. అబద్ధాలు, మోసాలు, విఫల పాలన

- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ గురించి మాట్లాడే నైతిక హక్కు ఆయనకు లేదు
- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మండిపాటు
- రాష్ట్ర పునర్నిర్మాణానికి చంద్రబాబు - లోకేష్ శ్రమిస్తుంటే తప్పుడు ఆరోపణలు
- రైతులను ఆదుకున్నదెవరో తేల్చుకుందాం
- జగన్‌కు ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలి
- అబద్ధాల రాజకీయాలు చేసే జగన్ కాలం ముగిసింది



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రానికి మంచి చేయడానికంటే అబద్ధాల ప్రచారమే ముఖ్యమని భావించే జగన్ రెడ్డికి సీఎం చంద్రబాబు నాయుడు గురించి, మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడే నైతిక స్థాయి లేదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ప్రజలకు చేసిన మోసాలు, తప్పిన మాటలు, వాగ్దానాలన్నింటినీ మర్చిపోయి ఇప్పుడు నీతిమంతుడిగా నటించడం జగన్ స్వభావమని ధ్వజమెత్తారు. పాలన అంటే ఏమిటో కూడా తెలియని జగన్, ఐదేళ్లలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయాడన్నారు. రైతు, మహిళ, యువత, ఉద్యోగులు ఎవరినీ సంతోషపెట్టని అసమర్థ పాలన సాగించిన జగన్.. ఇప్పుడు నైతిక విలువలు చెబుతుండటం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తూ పెట్టుబడులు తెచ్చేందుకు విదేశీ పర్యటనలు చేస్తుంటే ఆ దిశగా ఒక్క అడుగు కూడా వేయలేని జగన్ పిచ్చిపిచ్చి ఆరోపణలు చేయడం సముచితం కాదని హెచ్చరించారు. పాలనలో టెక్నాలజీ, పారదర్శకతను తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్న మంత్రి లోకేష్ గురించి.. ఐదేళ్ల పాలనలో ఒక్క మంచి నిర్ణయం కూడా తీసుకోలేని జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసిన పాలకుడిగానే జగన్‌ను ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. వ్యవసాయ రంగం నుండి పరిశ్రమల వరకు రాష్ట్రాన్ని చీకట్లలోకి నెట్టిన దోషిగా నిలిచిన జగన్‌కు గత ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పినా ఆయన తీరు మారలేదని ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాలనలో రైతులు కష్టాల పాలయినా, యువతకు ఉద్యోగాలు రాకపోయినా, ప్రభుత్వ ఉద్యోగులకు హక్కులు దక్కకపోయినా జగన్ మాత్రం నాటకాలాడుతూ, అబద్ధాలు మాత్రమే ప్రచారం చేశాడని విమర్శించారు. అందరి మీద ఆరోపణలు చేసి తానే నీతిమంతుడిగా నటించే రాజకీయాలు జగన్‌కి అలవాటయిపోయాయి, కానీ రాష్ట్ర ప్రజలు ఆ డ్రామాలను ఇక నమ్మే పరిస్థితిలో లేరు.. ప్రస్తుతం చంద్రబాబు-లోకేష్ జంట రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదులు వేస్తున్నప్పుడు, జగన్ వంటి మాటల నాయకులు చేసే ఆరోపణలు పని చేయవు. ప్రజలు నిజం ఏంటో బాగా అర్థం చేసుకున్నారు. దమ్ము-ధైర్యం ఉంటే గత ప్రభుత్వ వైఫల్యాలు, కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిపై వాస్తవాలు తేల్చేందుకు జగన్ బహిరంగ చర్చకు రావాలని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. అబద్ధాలతో రాజకీయాలు చేసే వారి కాలం ముగిసింది, నిజాయితీ పాలనకు ప్రజలు అండగా నిలుస్తున్నారు. చంద్రబాబు, లోకేష్‌ల వంటి అభివృద్ధికాముక నాయకులపై మాట్లాడటానికి ముందు జగన్ తన ఐదేళ్ల దారుణ పాలనను ఒక్కసారి గుర్తు చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు హితవు పలికారు.

## అబద్ధాలతో ప్రజల్ని మభ్య పెట్టలేరు

జగన్ మోహన్ రెడ్డి ఎన్ని అబద్ధాలు చెప్పినా, ఎన్ని తప్పుడు కథనాలు పేర్చినా ప్రజలు ఇక మభ్యపడబోరని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. జగన్ తరచూ వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడుతూ ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నా.. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న చర్యలను ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో రైతుల పంటలకు భరోసా ఇవ్వడం, నష్టపోయిన పంటలకు వెంటనే ఆర్థిక సహాయం అందించడం, మార్కెట్ జోక్యంతో కనీస మద్దతు ధర కంటే తక్కువకు పంటలు అమ్ముడు కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను, అమలు చేస్తున్న సంస్కరణలను మాయమాటలతో మరుగున పడేయలేరని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. అసత్యాలు ఎంత పెద్దగా చెప్పినా, ఎంతసేపు ప్రచారం చేసినా, నిజం ముందు అవి నిలబడబోవన్నారు. ప్రజలకు నిజాయితీతో చేసిన పని, రైతులకు అందించిన సహాయం, గ్రామాల్లో ప్రత్యక్షంగా కనిపిస్తున్న అభివృద్ధి.. ఇవన్నీ జగన్ చేస్తున్న ఆరోపణలను పూర్తి అవాస్తవాలుగా నిరూపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై అబద్ధాలతో బురదజల్లే ప్రయత్నాలను ప్రజలు తిరస్కరిస్తారని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

## 2019 తర్వాత ఉచిత బీమా పరిణామాలు

ఖరీఫ్ 2019 తర్వాత రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా బీమా సంస్థను ఏర్పాటు చేసి పంటల బీమా పథకం అమలు చేయాలనే ప్రయత్నం చేసినా, అది పూర్తిగా విఫలమైంది. రబీ 2018-19 తర్వాత రైతులకు ఏ రబీ సీజన్లోనూ కూడా ఎలాంటి బీమా పరిహారం చెల్లించలేదు. ఆ తరువాత ఉచిత పంటల బీమా పథకాన్ని నామమాత్రంగా ప్రకటించి ఖరీఫ్ 2020, ఖరీఫ్ 2021 సీజన్లలో మాత్రమే అమలు చేసి, సంబంధించిన బీమా పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించింది. ఆపై కేంద్ర ప్రభుత్వ ప్రీమియం సబ్సిడీని పొందేందుకు ఎన్డీఏ-ఫీఫీతో సంయుక్తంగా ఉచిత బీమా పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించి, రైతు ప్రీమియం, రాష్ట్ర సబ్సిడీ రెండింటినీ తానే బీమా కంపెనీలకు చెల్లిస్తామని అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ హామీని ఖరీఫ్ 2022 తర్వాత గాలికి వదిలివేసి ప్రీమియం సబ్సిడీ చెల్లింపులో ప్రభుత్వం తీవ్రమైన ఆలస్యం చేసింది. ఈ నిర్లక్ష్యం కారణంగా రబీ 2022-23 నుండి బీమా పరిహారం సరైన సమయానికి అందకపోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మే 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రబీ 2018-19 క్లెయిమ్‌ల చెల్లింపును జాప్యం చేసింది. ఒక సంవత్సరం తర్వాత అంటే జూన్ 2019 బదులు జూన్ 2020లో పరిష్కారానికి నోచుకున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు.

## ఈ - క్రాప్

ఖరీఫ్ -2023లో 46 లక్షల మంది రైతులు 93 లక్షల ఎకరాలకు ఈ క్రాప్ చేయించుకున్నారు. ఖరీఫ్ 2024 లో 41 లక్షల మంది రైతులు 96 లక్షల ఎకరాలకు ఈ క్రాప్ చేయించుకున్నారు. ఖరీఫ్- 2025లో 51 లక్షల మంది రైతులు 1 కోటి 13 లక్షల ఎకరాలకు ఈ క్రాప్ చేయించుకున్నారని మంత్రి తెలిపారు.

## రూ. 3000 కోట్లు ఎక్కడ ఖర్చు చేశారు?

రైతులు పండించిన పంటల కోసం ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రూ.3000 కోట్లు ఖర్చు పెట్టామని జగన్ పిచ్చి మాటలు చెబుతున్నాడు. ఏ జిల్లాలో ఏఏ పంటలకు ఇచ్చారు, ఎంత మంది రైతులకు ప్రయోజనం జరిగిందో లెక్కలు చెప్పే దమ్ము జగన్‌కు ఉందా అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. కిందిస్థాయి ఉద్యోగులు వేగంగా పనిచేయాలని, పనులు త్వరితగతిన అవ్వాలని జిల్లా ఉన్నతాధికారులు తక్కువ వ్యవధి ఇస్తారు. ఆ విషయాన్ని కూడా జగన్ తప్పుబట్టడాన్ని అచ్చెన్నాయుడు ఆక్షేపించారు. రాష్ట్రంలో ఎక్కడా పంట నష్టం నమోదు జరగలేదని, రైతులని అధికారులు కలవలేదని, పొలాల్లో పర్యటించలేదని అసత్యాలు చెప్పున్న జగన్ రెడ్డి కళ్ళు, చెవులు పెద్దవి చేసుకుని చూడాలని, వినాలని మంత్రి అచ్చెన్నాయుడు హితవు పలికారు.

రాష్ట్రంలో 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని అసత్య ప్రచారం చేస్తున్నారని, ఇప్పటివరకు రాష్ట్రంలో 1,58,872 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు గుర్తించారని మంత్రి తెలిపారు. తాజాగా జగన్ పర్యటించిన కృష్ణా జిల్లా గూడూరు మండలంలో 289 రైతులకు చెందిన 158 హెక్టార్లలో పంట నష్టం నమోదు జరిగిందని తెలిపారు. జగన్ వచ్చే ముందు రామరాజుపాలెం గ్రామంలో 20 ఎకరాల్లో నష్టం నమోదు జరిగిందని మంత్రి తెలిపారు. పంట నమోదు లేదంటూ జగన్ ప్రచారం చేయటం ఆయన అజ్ఞానానికి నిదర్శనం అని మంత్రి అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

## ప్రజలకు సాయం చేశారా?

తుఫాన్ సమయంలో ప్రజలకు జగన్ పార్టీ అండగా నిలిచిందని చెప్పటం మరీ విడ్డూరం. ఎక్కడా ఒక్క వాటర్ ప్యాకెట్ కూడా పంపించలేదు. ఐదేళ్ల పాలనలో రైతులను గాలికొదిలేసి, ఇప్పుడు పర్యటనల పేరుతో మొక్కుబడిగా తిరగడం జగన్‌కే చెల్లిందన్నారు. మొంథా తుఫానులో రైతులకు జగన్ పార్టీ ఒక్క పైసా కూడా సహాయం చేయలేదు, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ.. గోదావరి వరదలు, తుఫాన్లలో ముంపు మండలాల రైతులకు రూ.2వేల చొప్పున తక్షణ సహాయం అందించింది. కానీ జగన్ రెడ్డి అయితే నేడు పరామర్శకు కూడా రాలేదు. మూడు సంవత్సరాల పాటు రైతుల బీమా ప్రీమియంనే జగన్ ప్రభుత్వం దోచుకుందని సాక్షాత్తూ కేంద్ర వ్యవసాయ మంత్రి పార్లమెంట్‌లో స్వయంగా చెప్పారు. రైతులను మోసం చేస్తూ అసెంబ్లీలో అబద్ధాలు చెప్పడంతో అప్పటి ప్రతిపక్షనేత చంద్రబాబు నిరసన తరువాత హడావుడిగా రూ.590 కోట్లు విడుదల చేశారని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు.

## రాష్ట్రంలో బీమా పరిస్థితి

2020-21 నుంచి 2024-25 మధ్యకాలంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ఐదీఙ×ా కింద వచ్చిన రూ.3,138.80 కోట్ల క్లెయిమ్‌లలో సింహ భాగం జగన్ ప్రభుత్వం చెల్లించలేదు. ఇక కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ పంటకాలం నుంచే తక్కువ ప్రీమియంతో రైతులకు బీమా అందిస్తోంది. రాష్ట్రం-కేంద్రం కలిసి సబ్సిడీ భరిస్తున్నాయి. ఇప్పటికే 97% ఈ-క్రాప్ నమోదు పూర్తయ్యిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## రైతుల పట్ల నిర్లక్ష్యం

తుఫాన్‌లు, వర్షాభావ పరిస్థితుల్లో జగన్ రెడ్డి హెలికాప్టర్ పర్యటనలకే పరిమితమయ్యారు. నేలమీదికి ఎప్పుడూ దిగలేదు. జగన్ పాలనలో తొమ్మిది తుఫాన్లలో రైతులకు రూ.20 వేల కోట్ల పంట నష్టం జరిగినా ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ మాత్రం రూ.1,612 కోట్లు మాత్రమే. 2014-19 మధ్య చంద్రబాబు రూ.3,700 కోట్లు ఇచ్చారు. వరి, పత్తి, వేరుశనగ, చెరకు పంటలకు రూ.25,000 వరకు నష్టపరిహారం ఇచ్చేలా నిర్ణయించారు. జగన్ కాలంలో ఇది రూ.15,000కి పడిపోయిందని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు.

## కౌలు రైతుల పరిస్థితి..

వైసీపీ పాలనలో కేవలం 1.43 లక్షల కౌలు రైతులు మాత్రమే రైతు భరోసా పరిధిలోకి వచ్చారు. వీరికి రాష్ట్రం నుంచి ఇచ్చింది కేవలం రూ.7,500 మాత్రమే. కానీ కూటమి ప్రభుత్వం వచ్చి 2024-25లో 9.13 లక్షల సీసీ/ఆర్సీ కార్డులు మంజూరు చేసింది. ఈ- పంట నమోదు పూర్తయ్యాక రబీ కాలంలో కౌలు రైతులకు రూ.20,000 రాష్ట్ర నిధుల నుంచే అందించబోతున్నామని చెప్పారు.


## మద్దతు ధరల కోసం..

2024-25లో మద్దతు ధరల కోసం మొత్తం రూ.800 కోట్లు కేటాయించి, పొగాకుకు రూ.271 కోట్లు, మామిడికి రూ.261 కోట్లు, ఉల్లికి రూ.125 కోట్లు, కోకో కు రూ.14 కోట్లు, టమాటాకు రూ.12 కోట్లు మద్దతు ధరల కోసం ఖర్చు పెట్టాం అని మంత్రి తెలిపారు. రైతులకు చేయూత ఇవ్వడం మా బాధ్యత. జగన్ రెడ్డి కాలంలో రైతులపై చూపిన నిర్లక్ష్యాన్ని ఈ రాష్ట్రం ఎప్పటికీ మరవదు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటువంటి 60% నిధులను కూడా దుర్వినియోగం చేసిన దుర్మార్గుడు జగన్ అని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## హిందుజా వారసత్వం తరతరాలకు మార్గదర్శకం

**- మంత్రి లోకేష్ సంతాపం**

అమరావతి (చైతన్యరథం): హిందుజా గ్రూప్ చైర్మన్ గోపీచంద్ మృతిపట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా



లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. గోపీచంద్ హిందుజా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరిశ్రమ, సేవా రంగాల్లో గోపీచంద్ హిందుజా కృషి మరువలేనిదన్నారు. హిందుజా కుటుంబంతో తమ కుటుంబానికి దీర్ఘకాల స్నేహబంధం ఉందన్నారు. గోపీచంద్ హిందుజా వారసత్వం తరతరాలకు మార్గదర్శకమని మంత్రి లోకేష్ కొనియాడారు.



### విద్యార్థినులతో కాళ్లు నొక్కించుకున్న

## టీచర్ సస్పెన్షన్

శ్రీకాకుళం (చైతన్యరథం): విద్యార్థుల చేత కాళ్లు నొక్కించుకున్న టీచర్‌పై సస్పెన్షన్ వేటుపడింది. ఉపాధ్యా యురాలు సుజాతను సస్పెండ్ చేస్తూ సీతంపేట ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఆ ఉపాధ్యాయురాలు వారితో కాళ్లు పట్టించుకున్న ఘటన శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం బందపల్లి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో వెలుగు చూసింది. ఇక్కడి ఉపాధ్యాయురాలు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ.. ఇద్దరు విద్యార్థినులతో కాళ్లనొక్కించుకుంటున్న వీడియో ఆలస్యంగా బయటకు వచ్చింది.ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విచారణ జరిపిన ఉన్నతాధికారులు.. సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ‘సాస్కి’ నిధులతో..

# పల్లె రోడ్లకు మహర్దశ

- గ్రామీణ ప్రాంతాల రహదారులకు కేంద్రం రూ.2 వేల కోట్లు మంజూరు
- ఆ నిధుల ఫలాలు ప్రజలకు అందించాలి
- రోడ్లలో నాణ్యతా ప్రమాణాలు తగ్గకూడదు
- విషయంలో అధికార యంత్రాంగానిదే బాధ్యత
- నిర్మాణ దశ నుంచి పూర్తయ్యే వరకూ క్వాలిటీ చెక్ చేస్తాం
- ప్రధాని మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకంలో మరో ముందడుగు
- పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం


అమరావతి (చైతన్యరథం): రహదారుల నిర్మాణంలో రాజీ పడబోమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ సాస్కి నిధులను సద్వినియోగం చేసుకుని, ప్రజలకు పటిష్టమైన రహదారులు అందించే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామాల్లో రహదారుల స్థితిగతులను మార్చి నూతన రోడ్లు నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ‘సాస్కి’ (Special Assistance to States for Capital Investment) పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రూ. 2 వేల కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బ తిన్న పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించే కార్యక్రమం చేపడుతున్నామని, ఇందులో బాగా దెబ్బ తిన్న రోడ్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీ రాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సహకారం మూలంగా రాష్ట్రానికి సాస్కి నిధులు సమకూరాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వీటిని సద్వియోగం చేసుకుందామన్నారు. సాస్కి నిధుల వినియోగ ప్రణాళికపై పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు.

#### నాణ్యతలో రాజీపడబోం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని పవన్ కళ్యాణ్ చెప్పారు. ప్రత్యేక శ్రద్ధతో మన గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అభివృద్ధికి తీసుకువచ్చిన నిధులు ఇవి. వీటి ఫలాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులుపైనా, అధికార యంత్రాంగం పైనా ఉంది. ప్రతి నియోజకవర్గంలో రోడ్లు మెరుగుపడే విధంగా నిధులు సమకూరుస్తున్నాం. ఎక్కడా నాణ్యత విషయంలో రాజీపడవద్దు. రహదారుల నిర్మాణంలో నిబంధనలకు అనుగుణంగా, ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో పరిశీలించాల్సిన బాధ్యత అధికారులదే. నిర్మాణ కాంట్రాక్టు పొందిన వారికీ ముందుగానే నాణ్యతా ప్రమాణాల గురించి తెలియచేయండి. ఆ ప్రమాణాలకు తగ్గట్లు నిర్మిస్తున్నదీ లేనిదీ తనిఖీ చేయడం అవసరం. నిర్మాణం మొదలయ్యాక పలు దశల్లో క్వాలిటీ చెక్ చేయాలి. నేను, నిపుణులు క్షేత్ర స్థాయికి వెళ్ళి నాణ్యతా ప్రమాణాలు పాటించారో.. లేదో తనిఖీ చేస్తాము. ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఏ మాత్రం అవకతవకలు జరిగినా ఉపేక్షించవద్దని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

#### అన్ని గ్రామాల్లో మంచి రహదారులు ఉండాలి

ప్రజలకు పటిష్టమైన రోడ్లు అందించడం అవసరం. మౌలిక వసతుల కల్పనలో రహదారులు కీలకమైనవి. సాస్కి ద్వారా వస్తున్న రూ. 2 వేల



కోట్లతో ప్రాధాన్యతా క్రమంలో రోడ్లు నిర్మించుకొనే అవకాశం వచ్చింది. ప్రత్యేకమైన ప్రాంతాల్లో, సందర్భాల్లో ఈ నిధుల నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయవచ్చు. పుట్టపర్తిలో శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా అక్కడ మౌలిక వసతులు కల్పనలో భాగంగా పంచాయతీ రోడ్లు పటిష్టపరచాలని ప్రజా ప్రతి నిధులు, అధికారులు వివరించారు. ఇందుకోసం రూ. 35కోట్లను సాస్కి నిధుల నుంచి వెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇలాంటి కీలకమైన అభివృద్ధి పనులకు సాస్కి నిధులు ఎంతగానో తోడ్పడతాయి.

రోడ్ల నిర్మాణం విషయంలో గత ప్రభుత్వం పూర్తి అలక్ష్యంతో వ్యవహరించింది. వివిధ మార్గాల్లో రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు వచ్చే వెసులుబాటు ఉన్నప్పటికీ, దానిని విస్మరించింది. కూటమి ప్రభుత్వం వచ్చాక కేంద్ర సహకారంతో ఎప్పటికప్పుడు రాష్ట్రంలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. ఇందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం. నిధులు పొందటంలో, వాటిని వినియోగించే ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు తగిన సూచనలు అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలని కృత నిశ్చయంతో ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలని పవన్ కళ్యాణ్ చెప్పారు.

## గ్రానైట్ పాలిషింగ్ పరిశ్రమలకు ఊతం

- సీనరేజిపై సానుకూల నిర్ణయం తీసుకుంటాం
- ప్రభుత్వానికి, పరిశ్రమలకు నష్టం లేకుండా చర్యలు
- రెండువైపుల నుంచి ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు
- వారంరోజుల్లో సమస్యలపై నివేదిక అందించాలి
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి(చైతన్యరథం): గ్రానైట్ కటింగ్అండ్ పాలిషింగ్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారికి తగున్యాయం చేస్తామని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లురవీంద్ర పేర్కొన్నారు.సచివాలయంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి,ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, బి.ఎన్. విజయ్ కుమార్‌తో ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ యూనిట్ల అసోసియేషన్ ప్రతినిధులు సమావేశమయ్యారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రులకు వివరించారు. అన్ని గ్రేడ్‌ల ముడిసరుకుకు కూడా ఒకే విధంగా సీనరేజి చెల్లించడం ఆర్థికంగా ఇబ్బంది కలుగుతోందని, ఆసమస్యను పరిష్కరించాలని విన్నవించారు.ప్రభుత్వానికి, కటింగ్ యూనిట్స్ నిర్వాహకులకు ఎలాంటి నష్టం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమ్మె కారణంగా ఫ్యాక్టరీలపై ఆధారపడిన కార్మికులు అవస్థలు పడతారని, తక్షణమే సమ్మె విరమించి పనులు ప్రారంభించాలని గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ యూనిట్ యజమానులకు సూచించారు. ఫ్యాక్టరీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం లక్ష్యంగా మైనింగ్ జేడీ, జిల్లా డీఎంజీవో, సీనరేజి వసూలు సంస్థ ప్రతినిధి, ప్రతి అసోసియేషన్ నుంచి ఇద్దరు సభ్యులతో కమిటీని ఏర్పాటుచేశారు. ఈ కమిటీ అసోసియేష న్ ప్రతినిధులు, అధికారులతో చర్చించి వారం రోజుల్లో నివేదిక అందించాలని ఆదేశించారు.



# రైతుల పేరుతో నాటకాలు ఆపండి

**- ఎంపీ అవినాష్‌పై మంత్రి అచ్చెన్న మండిపాటు**

అమరావతి (చైతన్యరథం): రైతుల పేరు మీద వైసీపీ ఆడుతున్న నాటకాలు ఆపాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉల్లి రైతుల గురించి కడప ఎంపీ అవినాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి అచ్చెన్నాయుడు ఘాటుగా స్పందించారు. కడప జిల్లాలో ఏమి జరుగుతోందో ఎన్నడూ కనీసం పట్టించుకోని అవినాష్‌కి ఇప్పుడు రైతులపై ఆకస్మిక ప్రేమ పుట్టుకురావటం అశ్చర్యంగా ఉందని ఎద్దేవా చేశారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా గిట్టుబాటు ధర లేక ఉల్లి రైతులు నష్టపోకూడదని సీఎం చంద్రబాబు ఆలోచించి హెక్టార్ కి 50,000 చొప్పున సాయం అందచేయాలని నిర్ణయించారన్నారు. ఇందుకోసం రూ. 104 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టినప్పుడు క్వింటాకు రూ. 1200 వెచ్చించి మార్క్-ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్‌లో సుమారు 17 కోట్ల 22 లక్షల రూపాయల విలువైన ఉల్లి పంటను



కొనుగోలు చేసాం, పంట పాడవ్వకుండా రైతులకు మేలు చేసాం. 2020లో వైసీపీ హయాంలో ఉల్లి ధర పడిపోతే మద్దతు ధర 770 రూపాయలు ప్రకటించడం తప్ప అప్పటి ప్రభుత్వం చేసిందేమీ లేదు. జగన్ ప్రభుత్వంలో మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుంచి 970 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే సేకరించి, రైతులకు కేవలం రూ. 75 లక్షలు మాత్రమే చెల్లించిన విషయం అవినాష్ రెడ్డి గుర్తించుకోవాలి. గత ప్రభుత్వం క్వింటాకు ఉల్లి ధర రూ. 770 నిర్ణయించినప్పటికీ, రైతుల శ్రేయస్సు కోసం నేడు సీఎం చంద్రబాబు నిర్ణయంతో క్వింటాకు రూ. 1200 పెట్టి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేశాం. వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల సమస్యలు కనిపించలేదా? ఎన్నికలు వచ్చినప్పుడు, విపత్తుల సమయంలో మాత్రమే వైసీపీ నేతలు రైతులు గురించి మాట్లాడటం హాస్యాస్పదం. ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినాష్ రెడ్డి కళ్ళకు గంతలు కట్టుకున్నారా? నష్టపరిహారం ఫైళ్లు పెండింగులో పెట్టింది కూటమి ప్రభుత్వం కాదు. గత ప్రభుత్వ గందరగోళ విధానాలే. రైతుల పేరు చెప్పుకుంటూ రాజకీయ లాభం చూడటం అవినాష్ రెడ్డి స్వభావం, సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతుల కోసం పని చేస్తోంది, రైతులకు అందచేస్తున్న పథకాలు, ధరలు తగ్గినపుడు ఇస్తున్న పరిహారాలు వైసీపీ నేతల కళ్ళకు కనపడటం లేదా అని నిలదీశారు.

# కొత్తగా 8 నవజాత శిశు సంరక్షణ కేంద్రాలు

**- పీపీపీ విధానంలో నిర్వహణకు చర్యలు**

**- వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో అప్పుడే పుట్టిన బిడ్డల కోసం అదనంగా మరో 8 ప్రత్యేక నవజాత శిశువుల సంరక్షణ కేంద్రాలు(స్పెషల్ న్యూబార్న్ కేర్ యూనిట్స్) నెలకొల్పను న్నట్లు వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. వీటి ద్వారా అదనంగా 80 పడకలు (వార్మర్స్) అందు బాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. ఒక్కో ఎస్ఎన్‌సీ యూ ఏర్పాటుకు రూ.60 లక్షలు అవసరం కాగా, 8 కేంద్రాలకు మొత్తం రూ.4.80 కోట్లు ఖర్చవుతుందన్నారు. అలాగే ఒక్కో కేం ద్రానికి నెలకు రూ.8.91 లక్షలు చొప్పున 8 కేంద్రాల నిర్వహ ణకు దాదాపు రూ.1.07 కోట్లు ఖర్చవుతుందని తెలిపారు.



**పీపీపీ విధానంలో 8 కేంద్రాల నిర్వహణ**

పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్(పీపీపీ) విధానంలో ఈ 8 కేంద్రా లు నడుస్తాయి. కోనసీమ జిల్లా అమలాపురం ఏరియా ఆసుపత్రి, చిత్తూరు జిల్లాలోని కుప్పం ఏరియా ఆసుపత్రి, అనంతపురం జిల్లా గుంతకల్ ఏరియా ఆసుపత్రి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు సీహెచ్‌సీల్లో ఈ నెలాఖరులోగా సేవలు అందుబాటులోకి వస్తాయి. ఏలూరు జిల్లా నూజివీడు ఏరియా ఆసుపత్రి, నెల్లూరు జిల్లా కావలి ఏరియా ఆసుపత్రి, సత్యసాయి జిల్లా కదిరి ఏరియా ఆసుపత్రి, తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రులలో కొత్త కొత్త కేంద్రాలు నవంబరులో అందుబాటులోకి వస్తాయి. రాష్ట్రంలోని టీచింగ్, జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రా ల్లో ఇప్పటికే 62 ఎస్ఎన్‌సీయూలు పనిచేస్తున్నాయని, వీటిలో 28 ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతమున్న 10 వార్మర్లు గల 11 ఎస్ఎన్‌సీయూలు, 5 వార్మర్లు గల 23 ఎస్ఎన్‌సీయూలలో అత్యవసర వైద్యాన్ని అవసరమైన శిశు వులకు అందిస్తున్నారు. ఈ కేంద్రాల ద్వారా నవజాత శిశు వులకు అధునాతన వైద్యం అందుతోంది.

**కూటమి ప్రభుత్వ హయాంలో ఇప్పటికే కేంద్రాలు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే అనకా పల్లి, ప్రత్తిపాడు, హిందూపురం, నంద్యాలలో నవజాత శిశు సంరక్షణ కేంద్రాలను వైద్యారోగ్య శాఖ నెలకొల్పింది. అలాగే సత్తెనపల్లిలోని న్యూ బోర్న్ స్టెబిలైజేషన్ యూనిట్‌ను నవజాత శిశు సంరక్షణ కేం ద్రంగా అప్‌గ్రేడ్ చేశారు. వీటితో పాటు అదనంగా మరో 8 కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. పుట్టినప్పట్నించి 28 రోజుల వరకు ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రాల్లో సేవ లందిస్తారు. తక్కువ బరువుతో పుట్టిన శిశువులు, పచ్చకామెర్లు (నియోనేటల్ జాండిస్) వచ్చిన శిశు వులు, హైపో థెర్మియా, ఎఆర్‌డీఎస్ (శ్వాశ కోస సంబంధిత సమస్యలు), సెప్సిస్ వంటి సమస్యలు గల నవజాత శిశువులకు ఇక్కడ చికిత్స అందిస్తారు.

# సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

**- ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరణ**

చిన్నమండెం/రాయచోటి(చైతన్యరథం): ఇళ్ల పట్టాలు, పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. బోరెడ్డిగారిపల్లిలో మంగళవారం ప్రజాదర్బార్ కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమ స్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించా రు. ఈ సందర్భంగా మంత్రిని పలువురు అధికారులు, నాయకులు సన్మానించారు.



# గిరిజన వసతిగృహాల్లో మౌలిక సౌకర్యాలు

- వారి జీవనోపాధి మెరుగుకు రుణాలు
- త్వరలో ఆర్ఓఎఫ్ఆర్ కింద పట్టాలు
- స్త్రీ శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తొమ్మిది ఐటీడీఏలలోని 757 గిరిజన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కు రాష్ట్ర ప్రభుత్వం రూ.113 కోట్లను మంజూరు చేసినట్లు రాష్ట్ర మహిళా, శిశు, గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. ఇందులో రూ.83 కోట్లను గిరిజన ఆశ్రమ పాఠశా లలకు, రూ.30 కోట్లను గురుకుల పాఠశాలలకు ఇవ్వడం జరిగిం దన్నారు. మంగళవారం సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి మీడియాతో వివరాలు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన వెంటనే గిరిజన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు గత ఏడాది రూ.155 కోట్లను వెచ్చించడం జరిగిందని తెలిపారు. ఈ ఏడాది కూడా మరిన్ని మౌలిక వసతులను కల్పిం చాలనే లక్ష్యంతో రూ.113 కోట్లను మంజూరు చేయడం జరిగింద న్నారు. రాష్ట్రంలో 757 గిరిజన పాఠశాలలు ఉన్నాయని, వీటిలో 199 గురుకులాలు, 558 ఆశ్రమ పాఠశాలలు ఉన్నట్లు ఆమె తెలిపారు. వీటన్నింటిలో ఆర్వో ప్లాంట్లు, వాష్ రూమ్‌లు, మరియు ఇతర సదుపాయాలను కల్పించనున్నట్లు తెలిపారు. వీటన్నిటినీ 2,012 టాయిలెట్లను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయడం జరిగిందని, వీటి నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ఆదేశించినట్లుగా విద్యార్థు లు వారి తల్లిదండ్రులతో మాట్లాడుకునే వీలుగా అన్ని



వసతిగృహా ల్లో ప్రీపెయిడ్ ఫోన్లు, కాయిన్ ఫోన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

**పోటీ పరీక్షలకు శిక్షణ కేంద్రం**

డీఎస్సీ ద్వారా 16 వేల పోస్టులకు పైబడి ప్రభుత్వం భర్తీ చేయడం వల్ల అన్ని గిరిజన పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిండుగా ఉన్నారని, ఇప్పటికే ఉన్న 1100 మంది కాంట్రాక్టు ఉపాధ్యా యులు ఎవరినీ తొలగించకుండా వారి సేవలను కూడా విని యోగించుకోవడం జరుగుతుందని తెలిపారు. 150 మంది మెరిటోరియస్ విద్యార్థులను గుర్తించి వారికి ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ పోటీ పరీక్షల కోచింగ్‌ను పార్వతీపురం, సీతంపేటలలో అందజేయడం జరుగుచున్నదని, మరో కేంద్రాన్ని త్వరలోనే విశాఖపట్నంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5 వేల మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీ లుగా మార్చి ప్రతి కేంద్రానికి ఒక టీచర్‌ను, ఆయాను నియ మించడం జరిగిందన్నారు. సాక్షం అంగన్‌వాడీలలో దృశ్య శ్రవ ణ విధానం ద్వారా విద్యాబోధన చేసేందుకు అవసరమైన టీవీ, ఫర్నిచర్‌ను కొనుగోలు చేసే నిమిత్తం ఒక్కొక్క సాక్షం అంగన్ వాడీకి రూ.1.00 లక్షల చొప్పున మంజూరు చేయడం జరిగిం దని ఆమె తెలిపారు.

**గిరిజనులకు ట్రైకార్ రుణాలు**

గత ప్రభుత్వ హయాంలో ఎటువంటి ట్రైకార్ రుణాలను మంజూరు చేయడం జరుగలేదని, అయితే గిరిజనుల జీవనో పాధిని మెరుగు పర్చేందుకు తమ ప్రభుత్వం రూ.24 కోట్లతో గోకులాలను మంజూరు చేయడం జరిగింద న్నారు. అదే విధంగా ట్రైకార్ రుణాలను కూడా అందజేయాలనే లక్ష్యంతో రూ.20 కోట్లను కేటాయించడం జరిగిందని ఆమె తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద 150 రోజుల పాటు పనిదినాలను గిరిజ నులకు కల్పించడం జరుగుతుందన్నారు. శ్రీశైలం అటవీ ప్రాంతంలో 42 గ్రామాలకు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించే ప్రాజెక్టును చేపట్టడం జరిగిందన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న చెంచులు, యానాదులకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుచున్నదని, తద్వారా వారికి గృహాలు, తాగునీటి సౌకర్యం, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు చేసే చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. పోడు వ్యవసాయం చేసుకునే గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ కింద భూపట్టాలను త్వరలో అందజేసే చర్యలను చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడే గిరిజన మహిళలకు ఐరన్, కాల్షి యం ఔషధాలను అందజేయడం జరుగుతుందని, వీరికి ప్రత్యేక చికిత్స అందజేసేందుకు విశాఖపట్నం కేజీహెచ్‌లో ఒక ప్రత్యేక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# కుల, చేతివృత్తిదారులకు శాశ్వత ఉపాధి

- ఆదరణ 3.0తో ఆధునిక పరికరాలు
- ఛైర్మన్లు, డైరెక్టర్ల గౌరవాన్ని పెంపొందిస్తాం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- కార్పొరేషన్ల పాలకమండళ్లతో మంత్రి సవిత



విజయవాడ(చైతన్యరథం): ప్రస్తుత పోటీ ప్రపంచంలో కుల, చేతివృత్తిదారులు నిలదొక్కుకునేలా ఆధునిక పరికరాలు అం దజేసి శాశ్వత ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవి త స్పష్టంచేశారు. కార్పొరేషన్ ఛైర్మన్లకు నిధులు, విధులతో పాటు వారి గౌరవాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకుం టామన్నారు. బీసీ కులాల కార్పొరేషన్ ఛైర్మన్లతో ఆత్మీయ సమా వేశాల సందర్భంగా విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్‌లో మంగళవారం ఏడు కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లతో మంత్రి భేటీ అయ్యారు. ఆదరణ 3.0 పథకం అమలులో భాగంగా తమ కుల వృత్తులకు ఏ విధమైన పరికరాలు కావాలో అభిప్రా యాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడు తూ టీడీపీతోనే బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించిందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబా బు బీసీల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. బీసీ బిడ్డలకు ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నా రు. బీసీ హాస్టల్ విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సాహించేలా స్పోర్ట్స్ కిట్లతో పాటు ట్రాక్ సూట్‌లు కూడా అందజేయనున్నామని వివరించారు. బీసీ నిరుద్యోగ యువతకు డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోచింగ్‌లను ఉచితంగా అందజేసి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నత స్థానాల్లో నిలిపేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గతంలో ఆదరణ, ఆదరణ 2.0 అమలు చేసిన సీఎం చంద్రబాబు ఇప్పుడు రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టారని వెల్లడించారు.

**ఆధునిక పరికరాలతో శాశ్వత ఉపాధి**

బీసీ కులాల్లో ఉన్న చేతివృత్తిదారులకు శాశ్వత ఉపాధి కల్పించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుత అభిరు చులకు అనుగుణంగా చేతి, కులవృత్తులకు మేలు కలిగేలా ఆధునిక పరికరాలు అందజేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ఏయే వృత్తులకు ఏయే పరికరాలు కావాలో వివరాలు అందజేయాలని కోరారు. ఇప్పటికే క్షేత్రస్థాయి నుంచి యూనిట్ల ఏర్పాటుల్లో ఆధునిక పరికరాల అందజేసే అంశంపై వివరాలు సేకరించామన్నారు. ఏ వృత్తిదారుడు ఎటువంటి పరికరాలు ఆశిస్తున్నారనే విషయమై సర్వే రూపంలో నివేదిక రూపొందించినట్లు చెప్పారు. ఛైర్మన్లు, డైరెక్టర్ల నుంచి అభిప్రాయాలు సేకరించి సీఎం చంద్రబాబుకు నివేదించనున్నట్లు వెల్లడించారు.

**కార్పొరేషన్ల పాలకవర్గ గౌరవాన్ని పెంపొందిస్తాం**

ఆయా కులాల కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంతో పాటు ఛైర్మన్లు, డైరెక్టర్లకు వారి గౌరవాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కార్పొరేషన్ల పాలక మండళ్లను ఉత్సవ విగ్రహాల మాదిరిగా కాకుండా వారికి బాధ్యతలు కూడా అప్పజెబుతామన్నారు. 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఛైర్మన్లపైనా, డైరెక్టర్లపైనా ఉందన్నారు. అనంతరం ఆయా కార్పొరేషన్ల వారీగా మంత్రి ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఆయా కులాల కార్పొరేషన్ ఛైర్మన్లు రెడ్డి అనంతకుమారి, రుద్రకోటి సదాశివం, చిలకలపూడి పాపారావు, మల్లెల ఈశ్వరరావు, పీవీజీ కుమార్, పాలవలస యశస్వి, నర్సింహయాదవ్, ఆయా కార్పొరేషన్ డైరెక్టర్లు, శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, బీసీ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# తప్పుడు పోస్టులను సహించేది లేదు

- వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాం
- పోలీసులకు నూతన సాంకేతికతను అందిస్తాం
- హెూంమంత్రి వంగలపూడి అనిత
- తుళ్లూరు డీఎస్పీ కార్యాలయం ప్రారంభం




అమరావతి(చైతన్యరథం): సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులను సహించేది లేదని హెూంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. తుళ్లూరు పోలీస్ సబ్ డివిజన్ నూతన కార్యాలయాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్పిత వీడియోలు, తప్పుడు పోస్టులపై స్పందిస్తూ ఈ మధ్య కాలంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ లారీపై రాళ్లు వేసిన వీడియోను ఆంధ్రప్రదేశ్‌లో జరిగినట్లు వైసీపీ ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. టెక్నాలజీ ఉపయోగించి తప్పుడు వార్తలు వ్యాపింపజే యకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని పేర్కొ న్నారు. తుళ్లూరు పోలీస్ సబ్ డివిజన్ కొత్త కార్యాలయాన్ని ప్రారం భించడం సంతోషంగా ఉందని.. దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 2014లో సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణం ప్రారంభించారు.. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి ఈ కార్యాలయ నిర్మాణం ఆగిపోయింది. కూటమి వచ్చాక దీనిని పూర్తి చేసిందని తెలిపారు. అమరావతి రైతుల కష్టం.. ప్రతి ఫలమే ఇవాళ అందరూ చూస్తున్నారని అన్నారు. ఈ బిల్డింగ్ పూర్తి చేయడానికి ఎస్పీ వకుల్ జిందాల్, డీఎస్పీ మురళీకృష్ణ కృషి చేశారని కొనియాడారు. పోలీసు వ్యవస్థను బాగా బలోపేతం చేసేందుకు డీజీపీ కృషి చేస్తున్నారని తెలిపారు.

పోలీసులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. కోటి రూపాయల వరకు బీమా కల్పించాం. కూటమి ప్రభుత్వం వచ్చాకే 6100 మంది కానిస్టేబు ల్ ఉద్యోగాలు ఇచ్చాం. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. పోలీసు చనిపోతే.. వారి కుటుంబానికి అండగా ఉంటామని.. బీమా ద్వారా కనిష్ఠంగా రూ.15 లక్షలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడిం చారు. ఈ సబ్ డివిజన్‌లో సిబ్బంది కొరత ఉందని.. త్వరలో భర్తీ చేస్తామని స్పష్టం చేశారు.

# దుబాయ్‌లో రెండోరోజు నారాయణ పర్యటన

**పలు కంపెనీల చైర్మన్‌లతో వరుస భేటీలు - ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానం**



దుబాయ్: ఏపీలో పెట్టుబడులు పెట్టేవారికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని మంత్రి నారాయణ తెలిపా రు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, పాలసీలను పరిశీలించిన తర్వాత పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని దుబాయ్ కంపెనీల ప్రతి నిధులను కోరారు. రాష్ట్రానికి పెట్టుబడులు సాధనే లక్ష్యంగా దుబాయ్‌లో పర్యటిస్తున్న ఆయన అక్కడి పారిశ్రామిక వేత్తలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపారమైన అవకాశాలను పారిశ్రామిక వేత్తలకు వివరిస్తున్నారు. గత 15 నెలలుగా వచ్చిన పెట్టుబడులు, ముఖ్య మంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి పెట్టుబడిదారులకు వివరిస్తున్నారు. వ్యాపారాభివృద్ధికి అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా ఏపీ ఉందనే విషయాన్ని వివరించడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేస్తు న్నారు. రెండో రోజు మంత్రి నారాయణ బృందం పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఉదయం అపరెల్ గ్రూప్ చైర్మన్ నీలేష్ వేద్, సీఈవో నీరజ్, సీబీఓ కమల్ కొటక్‌తో సమావేశమయ్యారు. ఫ్యాషన్ వేర్, గార్మెంట్స్, ఫుట్ వేర్, కాస్మొటిక్స్ రంగంలో 14 దేశాల్లో 2300 స్టోర్‌లను అపరెల్ గ్రూప్ నిర్వహిస్తుంది. స్కెచర్స్, టామీ హిల్ ఫిగర్ వంటి సుమారు 25 బ్రాండ్లతో తన వ్యాపారాన్ని ఈ సంస్థ కొనసాగిస్తుంది. ఏపీలో వ్యాపారాభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, పెట్టుబడులు పెట్టాలని అపరెల్ గ్రూప్ ప్రతినిధులను మంత్రి నారాయణ ఆహ్వానించారు. మధ్యాహ్నం ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ చైర్మన్ రమేష్ రామకృష్ణన్‌తో మంత్రి నారాయణ బృందం భేటీ అయింది. షిప్పింగ్, లాజిస్టిక్స్ రంగంలో దుబాయ్ కేంద్రంగా అనే క దేశాల్లో ఈ సంస్థ వ్యాపారాలు నిర్వహిస్తోంది. షిప్ బిల్డింగ్, లాజిస్టిక్స్ రంగంలో పేరొందిన ట్రాన్స్ వరల్డ్ గ్రూప్ చైర్మన్‌కు రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధిపై మంత్రి వివరించారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్ రంగం అభివృద్ధికి సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలను వివరించారు. సుదీర్ఘ తీర ప్రాంతం, పోర్టులు, ఎయిర్‌పోర్టుల నిర్మాణంతో పాటు షిప్ బిల్డింగ్ ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఏపీని లాజిస్టిక్ హబ్ గా మార్చేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏపీకి వచ్చి ఇక్కడ ఉన్న అపార అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఆ తర్వాత బుర్జిల్ హెల్త్ కేర్ ప్రతినిధులతోనూ మంత్రి సమావేశమయ్యారు. వైద్యారోగ్య రంగంలో ఏపీ ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులను వివరించారు.

### తబ్రీద్ కంపెనీ సందర్శన

మధ్యాహ్నం దుబాయ్ డౌన్ టౌన్‌లో ఉన్న తబ్రీద్ కంపెనీ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించారు. తబ్రీద్ కంపెనీ ప్రపంచంలోనే అతి పెద్ద డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్‌ను అందించే కంపెనీ. ఈ కంపెనీ సిఈవో ఖలీద్, సీడీవో ఫిలిప్, ఇతర ప్రతినిధులతో నారాయణ సమావేశమయ్యారు. దుబాయ్‌లోని బుర్జ్ ఖలీపా, దుబాయ్ మాల్ వంటి వాటికి తబ్రీద్ కంపెనీ డిస్ట్రిక్ట్ కూలింగ్ సేవలను అందిస్తుం ది. ఏసీలకు బదులు అండర్ గ్రౌండ్ పైప్ నెట్‌వర్క్ ద్వారా కూలిం గ్ వాటర్ ఇన్‌ఫ్రాను ఈ కంపెనీ ఏర్పాటు చేస్తుంది. వేడిని తగ్గిం చేందుకు ప్రత్యేక వ్యవస్థను ఈ కంపెనీ ఏర్పాటు చేస్తోంది. ఈ కంపెనీ ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ కూలింగ్ సెంటర్‌ను పరిశీలిం చారు. అమరావతిలోనూ డిస్ట్రిక్ట్ కూలింగ్ సెంటర్ ఏర్పాటు చేసే ప్రతిపాదన గతంలోనే ఉంది. తబ్రీద్ కంపెనీ ప్రతినిధులను ఏపీకి రావాలని అమరావతితో పాటు అవసరమైన ప్రాంతాల్లో డిస్ట్రిక్ట్ కూలింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. పారిశ్రామిక వేత్తలతో సమావేశాల్లో విశాఖ భాగస్వామ్య సదస్సు గురించి ప్రత్యేకంగా వివరించారు. ప్రపంచలోని అనేక దేశాల నుంచి ప్రముఖ పారిశ్రామిక వేత్తలు హాజరవుతున్నారని.. దుబాయ్ పెట్టుబడిదారులు కూడా విశాఖ సదస్సుకు హాజరు కావడం ద్వారా ఏపీ అందిస్తున్న సదుపాయాలను పరిశీలించా లని కోరారు. ఈ పర్యటనలో మంత్రి నారాయణ వెంట సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శ్రీనివాస్ ఉన్నారు.



# ‘భోగాపురం’ 91 శాతం పూర్తి

**- రెండు నెలల్లో ట్రయల్ రన్**

**- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

విజయనగరం (చైతన్యరథం): భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులు 91.7 శాతం మేర పూర్తయినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. విజయనగరం జిల్లా భోగాపురంలో మంగళవారం విమానాశ్రయ పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని సీఎం చంద్రబాబు ఒక సవాల్‌గా తీసుకున్నారన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా విమానాశ్రయాన్ని అనుకున్న సమయానికి పూర్తి చేసే కృతనిశ్చయంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్ లేదా వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించే ట్రయల్ రన్‌లో టెస్టింగ్ విమానం ఎగరబోతోందన్నారు. ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. దీనివల్ల ఎకనామిక్ యాక్టివిటీ బాగా పెరుగుతుంది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు కేంద్ర బిందువుగా మారనుంది. 5 స్టార్ హెూటల్స్ కూడా వస్తున్నాయి. ఉపాధి అవకాశాలు సృష్టించడమే లక్ష్యం. ఏవియేషన్ యూనివర్సిటీ తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. గత 18 నెలల్లో దేశంలో అనేక విమానాశ్రయాలు ప్రారంభించాం. టాక్సీవే, రన్వేలు చాలా వేగంగా, నాణ్యతతో నిర్మిస్తున్నాం. నావిగేషన్, ట్రాఫిక్ కంట్రోల్ పరంగా ఏవియేషన్ విభాగం నుంచి చేయాల్సినవన్నీ చేస్తున్నాం. ఇప్పటికే కొన్ని విమానయాన సంస్థలతో సంప్రదింపులు చేస్తున్నాం. కనెక్టవిటీ పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. విశాఖపట్నం ఏఐ హబ్‌గా మారబోతోంది. అందులో ఎయిర్‌పోర్టు కీలకంగా మారబోతోంది. ఈ నెలలో విశాఖలో జరగబోయే పారిశ్రామిక సదస్సుకు ఏవియేషన్‌కి సంబంధించిన కంపెనీలను ఆహ్వానిస్తున్నాం. ఈ ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. కేంద్ర మంత్రి వెంట ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే నాగ మాధవి ఉన్నారు.

# అంబేద్కర్ గురుకులాల పార్ట్ టైం టీచర్ల సర్దుబాటు

**మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**

అమరావతి(చైతన్యరథం): అంబేద్కర్ గురుకులాల పార్ట్ టైం టీచర్లను సర్దుబాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ భర్తీ చేసి రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించడంతో తమ ఉద్యోగాలకు భద్రత లేదని పలువురు పార్ట్ టైం టీచర్లు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో మంత్రి స్పందించారు. ఈ సందర్భంగా మంగళవారం ఒక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ గురుకులాల పార్ట్ టైం టీచర్లను సర్దుబాటు చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందని చెప్పారు. వారు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.



# దేశ రాజధానిలో పార్వతీపురం పేరు మార్మోగాలి

పార్వతీపురం, (చైతన్యరథం): దేశ రాజధాని ఢిల్లీలో పార్వతీపురం జిల్లా యువత క్రీడల్లో తమ ప్రతిభను కనబరిచి మన్యం జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కోరారు. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జిల్లా యువజన సర్వీసుల శాఖ, సెట్విజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి యువజనోత్సవం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్వతీపురం తమ సత్తా చాటి ఢిల్లీకి వెళ్లేందుకు ప్రతిభ కనబరిస్తే వారికి ఢిల్లీ వెళ్ళేందుకు తమ సొంత డబ్బులతో ఫ్లైట్ టికెట్స్ చేయించి, ఢిల్లీలో ఉన్న రోజులకు ఉచితంగా వసతి కల్పించి, అక్కడ ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసేందుకు తాను ముందుకు వస్తామన్నారు. యువత వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన

**జిల్లాస్థాయి యువజనోత్సవం సదస్సులో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పిలుపు**



పిలుపునిచ్చారు. క్రీడలతోపాటు యువత విద్యలో కూడా తమ ప్రతిభ కనబరచాలన్నారు. ధనార్జనకు ఎంతో కష్టించి పనిచేసే వారిని ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న ప్రోత్సాహంతో అతి తక్కువ సమయంలోనే లక్ష్యాధికారులుగా మారే అవకాశం ఉందన్నారు. జపాన్, యూరప్ దేశాలలో యువత లేక అక్కడ కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. 2047 సంవత్సరానికి ప్రపంచపటం లో భారత దేశం, ఆంధ్రప్రదేశ్ యువత అన్ని రంగాల్లో ముందంజలో ఉండేందుకు, అందులో తెలుగువారు ఆ ఖ్యాతి నార్జించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నారన్నారు. వికసిత్ భారత్ ను సాధించేందుకు దేశ ప్రధాని, మన ముఖ్యమంత్రి నిరంతరం ఆలోచన చేస్తున్నారని వారి ఆశయ సాధనకు యువత పాటుపడాలని కోరారు. విశాఖపట్నంలో ఎన్నో పరిశ్రమలు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇతర దేశాల వ్యాపారులను స్వాగతం పలికారన్నారు. వీరి ప్రోత్సాహంతో త్వరలో రాష్ట్రంలో నిరుద్యోగాన్ని అంతమొందిస్తారన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలను ఎమ్మెల్యే తిలకించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, డిస్టిక్ ఇంటర్మీడియట్ అధికారి, జిల్లాస్థాయి యువ జనోత్సవంఅధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు

## రూ. 43 లక్షలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**పాల్గొన్న ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**



కురుపాం, (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, కొమరాడ మండలం, పెద్దశెఖ పంచాయతీలో, పెద్దశెఖ గ్రామం నుండి చిన్నశెఖ గ్రామం వరకు ఉపాధి హామీ నిధులు 34 లక్షలుతో అలాగే మసిమండ పంచాయతీలో కప్పలవాడ గ్రామం నుండి కిరికిట్టి గ్రామం వరకు నిధులు 43 లక్షలుతో బీటీ రహదారి నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్. , కురుపాం శాసనసభ్యురాలుతోయక జగదీశ్వరి మంగళవారం శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వంలో రహదారులకు అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ పాత్రుడు, పెద్ద శాఖ, మసిమండ పంచాయతీ సర్పంచులు, ఏఎంసీ వైస్ చైర్మన్ గౌరీ శంకర్, జనసేన మండల కన్వీనర్ శ్రీకర్, బిజెపి మండల కన్వీనర్ సురేష్, నాయకులు రాఘవ, హరిప్రసాద్, బత్తిలి శ్రీను, లక్ష్మణరావు, భాను, బలరాం, కిషోర్, కృష్ణం నాయుడు, గొట్టాపు త్రినాథ్, కృష్ణం నాయుడు, కిరణ్, రామకృష్ణ, నూకరాజు, గండి కృష్ణ, శ్రీకాంత్, సత్యనారాయణ, ఉపేంద్ర, అనంత్, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయంలో మహా అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు.

# విశ్వవిఖ్యాత నగరంగా విశాఖ



**ప్రణాళిక వెల్లడించిన మాజీమంత్రి చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు**

చీపురుపల్లి, (చైతన్యరథం): విశాఖను విశ్వనగరంగా మార్చడమే కూటమి ప్రభుత్వ సంకల్పమన్నారు. ఆర్థిక రాజధానిగా అభివృద్ధి పథంలో విశాఖపట్నం నగరం ఆంధ్రప్రదేశ్‌కు అత్యంత శక్తివంతమైన ఇంజన్ అని పేర్కొన్నారు. విశాఖ నగరాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. కేవలం ప్రకటనలకే పరిమితమైన గత వైఎస్ జగన్ ప్రభుత్వ వైఫల్యాల నుంచి విశాఖను కాపాడి, తిరిగి అభివృద్ధి పథంలో నడిపించడానికి మా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు గత ఐదేళ్ల పాలనలో, రాజధాని గందరగోళం సృష్టించి, విశాఖలో ఒక్కటంటే ఒక్క కొత్త అంతర్జాతీయ స్థాయి పెట్టుబడిని కూడా ఆకర్షించలేకపోయారని విమర్శించారువిశాఖకు తలమానికమైన రుషికొండను ప్రభుత్వ కార్యాలయాల పేరుతో అక్రమంగా తవ్వి, పర్యావరణ విధ్వంసానికి పాల్పడ్డారని ఇది విశాఖ ప్రజలు క్షమించలేని ద్రోహమని మండిపడ్డారు. అత్యంత విలువైన ప్రభుత్వ, ప్రైవేటు భూములను వైసీపీ నాయకులు యథేచ్ఛగా కబ్జా చేశారన్నారని ధ్వజమెత్తారు. విశాఖ అభివృద్ధి వారికి దోపిడీ కేంద్రంగా మాత్రమే కనిపించిందన్నారు. ఐటీ హబ్ లక్ష్యంగా తాము అధికారంలోకి వచ్చిన వెంటనే యువనాయకులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషితో గ్లోబల్ ఐటీ దిగ్గజాలను విశాఖకు తీసుకొచ్చామన్నారు. రూ. 87 వేల కోట్ల భారీ పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు కావడం, అనేక ప్రముఖ ఐటీ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించడం దీనికి నిదర్శనమన్నారు. 2041 అవసరాలకు అనుగుణంగా విశాఖ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నామన్నారు. త్వరలోనే మెట్రో రైల్, భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. కైలాసగిరిలో గ్లాస్ బ్రిడ్జిలు, బీచ్ కారిడార్ అభివృద్ధి వంటి సరికొత్త ప్రాజెక్టులతో విశాఖను దేశంలోనే అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విశాఖను సర్వనాశనం చేయాలనే దురుద్దేశం గత ప్రభుత్వానిదన్నారు. కానీ, మా కూటమి ప్రభుత్వ లక్ష్యం విశాఖను విశ్వఖ్యాతి గడించిన ఆర్థిక రాజధానిగా మార్చడం. మేము ప్రకటనలు చేయం, చేసి చూపిస్తామని చెప్పారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చేసి, లక్షల సంఖ్యలో ఉద్యోగాలను సృష్టించేందుకు కూటమి ప్రభుత్వం పట్టుదలతో పనిచేస్తుందన్నారు. గత ఐదేళ్ల చీకటి పాలనలో ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ మాఫియాకు సురక్షిత స్వర్గంగా మార్చింది ఘనత వహించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీయేనని ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి డ్రగ్స్ రాజధాని అనే అప్రతిష్టను తెచ్చిపెట్టింది ఆ పార్టీ నేతలేనన్నారు. గత పాలన ఒక మాఫియా సామ్రాజ్యంలా మారిందన్నారు. వేల కోట్ల విలువైన మాదకద్రవ్యాలు బ్రెజిల్ నుంచి విశాఖ పోర్ట్‌లోకి కంటైనర్ల కొద్దీ దిగుమతి అవుతుంటే, పోర్ట్ సెక్యూరిటీని, ఇంటెలిజెన్స్ వ్యవస్థను కళ్లు మూసుకునేలా చేసింది తాడేపల్లి ప్యాలెస్ మహాత్మ్యమేనన్నారు. విశాఖ డ్రగ్స్ రాకెట్లలో, బెంగళూరు, గుజరాత్ డ్రగ్స్ కేసులలో వైఎస్సార్సీపీ నేతలు, వారి బంధువులు, బినామీ కంపెనీల పేర్లు ఎందుకు బయటపడ్డాయని ప్రశ్నించారు. డ్రగ్స్ దందా చేసిన వారితో సిగ్గులేకుండా సంక్రాంతి ఫ్లెక్సీలలో ఫోటోలు వైసీపీ బాగోతాలకు తార్కాణాలేన్నారు. ఒకవైపు యువత గంజాయికి, మత్తు ఇంజక్షన్లకు బానిసలైతే, అప్పటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నిర్లక్ష్యం వల్లే పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. కూటమి పాలన రాకతో పరిస్థితి మారిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చట్టం పట్ల నిబద్ధత ఉన్న ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఉక్కుపాదం మోపుతున్నాం మా ప్రభుత్వం డ్రగ్స్ మాఫియాపై మా పోలీసులు, నార్కోటిక్స్ బృందాలు నిరంతరం ఉక్కుపాదం మోపుతున్నాయి. మారుమూలల్లో కూడా డ్రగ్స్ రవాణాను అడ్డుకుంటున్నాయని తెలిపారు. ఎంతటి రాజకీయ అండ ఉన్నా, చట్టం ముందు ఎవరూ అతీతులు కాదని, ఈ డ్రగ్స్ మాఫియా వెనుక ఉన్న వైఎస్సార్సీపీ నాయకుల గుట్టు రట్టు చేసి తీరుతామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇక డ్రగ్స్ క్యాపిటల్ కాదన్నారు. వైఎస్సార్సీపీ గతంలో చేసిన తప్పిదాలకు ఇప్పుడు కఠినంగా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# తుపాను ప్రభావిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

## రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



రాజమహేంద్రవరం రూరల్, (చైతన్యరథం): తుపాను ప్రభావిత పునరావాస కేంద్రాల్లో ప్రతి ఒక్క కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు రాజమండ్రి రూరల్ శాసన సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. సోమవారం ఉదయం రాజవోలు పంచాయతీ కార్యాలయంలో మొంథా తుపాను సమయంలో పునరావాస కేంద్రాల్లో బస చేసిన కుటుంబాలకి నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందచేశారు. పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రతి కుటుంబానికి వెయ్యి రూపాయల చొప్పున, ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఉన్న కుటుంబాలకు 3,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మత్స్యకారుల కుటుంబాలకు 50 కేజీల బియ్యం, ఇతర కుటుంబాలకు 25 కేజీల సూపర్ ఫైన్ బియ్యంతో పాటు ఆరు రకాల నిత్యావసర సరుకులు అందజేస్తున్నట్లు వివరించారు. వ్యవసాయ రంగంలో ఉన్న రైతులను ప్రభుత్వం తగిన విధంగా ఆదుకుంటుందని, ముఖ్యంగా కౌలు రైతులు అధికంగా ఉన్నందున వారికి అన్ని విధాలా అండగా నిలుస్తామని తెలిపారు. భూమి యజమానులకు ఉన్న అపోహలను నివారిస్తూ, సాగు హక్కు పత్రాలు కేవలం కౌలు రైతుల ప్రయోజనార్థమేనన్నారు. అలాగని యజమానులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి, ప్రమాద స్థాయిలో ఉన్న గృహాల నుండి ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించారని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.రూరల్ మండలం పరిధిలో సుమారు 525 ఎకరాల్లో పంట నష్టం నమోదైనట్లు తెలిపారు. తడిసిన ధాన్యం కొనుగోలు కూడా జరుగుతోందని, రైతులపై భారం పడకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. గత 17 నెలలుగా సంక్షేమ పథకాలను నిరంతరంగా అమలు చేస్తున్నామని, త్వరలో చేతివృత్తుల వారికి "ఆదరణ" పరికరాలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.రాజవోలు గ్రామ పంచాయతీ పరిధిలోని 11 కుటుంబాలకు 18,000 ఆర్థిక సహాయం అందజేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, నిమ్మలపూడి రామకృష్ణ, ప్యాక్ సొసైటీ చైర్మన్ వల్లూరి చెంచురాజు, ఎం. సువర్ణ కుమారి, వల్లూరి శ్రీరామ్ చౌదరి, గాలి వెంకటేశ్వరరావు, చేపల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.




# మత్స్యకారులకు నిత్యవసర సరుకుల పంపిణీ

కొవ్వూరు, మొంథా తుఫాన్ కారణంగా మత్స్యకారులకు కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యుడు ముప్పిడి వెంకటేశ్వరరావు కొవ్వూరు మండలం బంగారమ్మపేట లోని రైతు సేవా కేంద్రం దగ్గర 120 మంది మత్స్యకారులకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ పునర్నిర్మాణానికి ప్రతిపాదనలివ్వండి

## ఇంజినీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి ఆదేశం

విజయనగరం, (చైతన్యరథం): పట్టణంలోని పూల్ బాగ్ కాలనీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బందితో మాట్లాడారు, అదేవిధంగా బలహీనంగా ఉన్న కళాశాల భవనాలను తరగతి గదులను కళాశాల సిబ్బందితో కలిసి పరిశీలించి, వాటి పునర్నిర్మాణం కోసం అంచనా వ్యయాలను తయారు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.



# కస్తూరిబా విద్యాలయంలో కళావేదిక ప్రారంభం

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



పార్వతీపురం, (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, కొమరాడ మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో రెండు లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పాఠశాల కళావేదికను, కంప్యూటర్ ల్యాబ్ ను మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అలాగే మండల కేంద్రంలో 38 లక్షలతో నిధులతో ఎమ్మార్సీ నూతన భవనానికి, సాంఘిక సంక్షేమ పాఠశాలలో 18 లక్షల నిధులతో నూతన సైన్స్ ల్యాబ్ కు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గారు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో జరిగే సమావేశాలకు, పిల్లల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలకు ఈ కళా వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరికి కంప్యూటర్ పరిజ్ఞానం అనేది చాలా అవసరమని, ప్రతి విద్యార్థిని కంప్యూటర్ గురించి తెలుసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ పాత్రుడు, ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్, జనసేన మండల కన్వీనర్ శ్రీకర్, బిజెపి మండల కన్వీనర్ సురేష్, నాయకులు రాఘవ, హరిప్రసాద్, భానుజీరావు, కిషోర్, బత్తిలి శ్రీను, నూకరాజు, సత్యనారాయణ, ఉపేంద్ర, అనంత్, లక్ష్మణరావు, బలరాం, కృష్ణం నాయుడు, కిరణ్, రామకృష్ణ, శ్రీకాంత్, కృష్ణ, సత్యనారాయణ, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బంగారమ్మ తల్లి జాతరలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

## పాల్గొన్న ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యేలు బగ్గు, మాధవి, మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

విజయనగరం, (చైతన్యరథం): ఏపీ స్టేట్ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ఆహ్వానం మేరకు వారి స్వగ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ బంగారమ్మ తల్లి జాతర మహోత్సవాలలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌తో కలిసి విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే లోకం మాధవి, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, టీడీపీ సీనియర్ నాయకులు కర్రోతు సత్యనారాయణ,



# రాజమండ్రిలో యుద్ధప్రాతిపదికన జంక్షన్లు, బీటీ రోడ్ల నిర్మాణం

## ఈ నెలాఖరు నాటికి టెండర్లు పాట్ హెుల్ ఫ్రీ సిటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడి

రాజమహేంద్రవరం, (చైతన్యరథం): నగరంలో కీలకమైన జంక్షన్లు, బీటీ రోడ్ల అభివృద్ధికి 11కోట్ల రూపాయలతో ఈనెలాఖరు నాటికి టెండర్లు పిలవనున్నట్లు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. పనులు ఇప్పటికే ప్రారంభించాలని అనుకున్నప్పటికీ అకాల వర్షాలు, తుపానుల కారణంగా జాప్యం ఏర్పడిందన్నారు. అయితే ఇది సాకుగా చెప్పడం లేదని, బాధ్యతతో చెబుతున్నమాట అని అన్నారు. వర్షాల వలన రోడ్లు దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే వాసు గుర్తుచేసారు. స్థానిక కంబాల చెరువు వద్ద ఇన్కమ్ టాక్స్ ఆఫీసు వద్ద రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పాట్ హోల్ ఫ్రీ సిటీ కార్యక్రమాన్ని కూటమి నాయకులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, అత్తి సత్యనారాయణ, వై శ్రీను, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా తదితరులతో కల్సి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ నగరంలో సుమారు 507 పాట్ హోల్స్ ఉన్నాయని, అందులో బాగా దెబ్బతిన్న 79 ఫిల్ చేశామన్నారు. ఇంకా 428చేయాల్సి ఉందని, వాటిని ఈరోజునుంచి కంబాలచెరువు నుంచి



ప్రారంభిస్తున్నామని ఆయన చెప్పారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ ఎస్ క్యాప్ అనే నిధి ఉందని, దాని ద్వారా నగరంలో జంక్షన్లు, రోడ్ల అభివృద్ధి చేయాలని నిన్నటి రోజున ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కమిషనర్, ఇతర అధికారులతో కల్సి చేసిన సమీక్షలో నిర్ణయించినట్లు ఎమ్మెల్యే వాసు చెప్పారు. రూ. 95 లక్షలతో 12వ వార్డు సోమాలమ్మ టెంపుల్ రోడ్డు, రూ. కోటి 95 లక్షలతో వివిల్ పురం నుంచి జాతీయ రహదారి మీదుగా మోరంపూడి కనెక్ట్ చేసే రోడ్డు, రూ. కోటి 80 లక్షలతో బైబిల్ ప్లేస్ నుంచి ఆర్ట్స్ కాలేజీ మీదుగా వెళ్ళడానికి 2, 3, 4, 8 వార్డుల కు సంబంధించిన బీటీ రోడ్డు, రూ. 46లక్షలతో సిటీఆర్ఐ జంక్షన్ నుంచి క్వారీ మార్కెట్ జంక్షన్ దాకా 49వార్డు పరిధిలో బీటీ రోడ్డు, రూ. 90లక్షలతో 8వార్డు దానవాయిపేట డొమినోస్ నుంచి బైపాస్ రోడ్డు కనెక్టివిటీ బిటి రోడ్డు వేయబోతున్నట్లు ఎమ్మెల్యే వాసు వివరించారు. జంక్షన్ల అభివృద్ధిలో భాగంగా జాగృతి బ్లడ్ బ్యాంకు రోడ్డు ఇప్పటికే మొదలు పెట్టామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. రూ 70లక్షలతో రామాలయం జంక్షన్, వివిల్ పురం జంక్షన్, రూ 98లక్షలతో 11వ వార్డు కె ఎల్ ఎం షాపింగ్ మాల్ తూర్పు వైపు రాజా స్ట్రీట్ నుంచి తిలక్ రోడ్డు వరకు, రూ 90 లక్షలతో 9వ వార్డు జె ఎన్ రోడ్డు, అలాగే రూ 80లక్షలతో 10వ వార్డు గాదాలమ్మ రోడ్డు, రూ 83లక్షలతో 9వ వార్డు తారకరామా నగర్ రోడ్డు , రూ 26లక్షలతో నారాయణపురం నుంచి అవరోడ్డు నవంబరు చివరినాటికి టెండర్లు పిలుస్తారని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ఈ మేజర్ కనెక్టింగ్ రోడ్లు రూ 11కోట్లతో వేసే కార్యక్రమంతో పాటు మరోపక్క వర్షాల వల్ల పాడైన రోడ్ల గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని కూడా చేపడతామన్నారు. గతంలో మాదిరిగా పెద్ద డివైడర్లు పెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే కార్యక్రమాలుండవని, అవసరమైన చోట చిన్న చిన్న డివైడర్లు పెడతామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇప్పటికే వర్షాల వలన పనులు ఆలస్యం అయ్యాయని, ఇక పనులుమొదలు పెడతామని ఆయన చెప్పారు. నిర్మాణాత్మకంగా కార్యక్రమాలు ఉండాలన్నదే తమ ఆలోచన అని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేశారు. నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు ఆయన వెంట ఉన్నారు.




# బీసీలకు అండగా సీఎం చంద్రబాబు పాలన

## మంత్రి సవిత సాక్షిగా ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ వెల్లడి

విజయవాడ, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్ల సమావేశం విజయవాడ బీసీ భవన్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో మంత్రి సవిత పాల్గొన్న సమావేశంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వాన్ని అభినందించారు. సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం కోసం బీసీ వెల్ఫేర్ మినిస్టర్ నేతృత్వంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్‌లు చర్చించారు. గ్రామాల్లో నెలకొన్న వివిధ బీసీ కులవృత్తులను, చేతి వృత్తులను నమ్ముకుని ఉన్న బీసీలకు వారి వృత్తుల ద్వారా వారు అభివృద్ధి చెందే విధంగా బీసీ సబ్సిడీ రుణాలివ్వాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. బీసీ కార్పొరేషన్‌కు ప్రత్యేకంగా నిధులు కేటాయించడంపై హరఅం వ్యక్తం చేశారు. 2025లో ప్రభుత్వం బీసీ అభ్యున్నత కోసం రూ. 42,456 కోట్లను అత్యధికంగా కేటాయించడం విశేషమన్నారు. బీసీలకు విద్య, ఉపాధి, మహిళల బస్సు ప్రయాణం ఉచితం, హెచ్చిన పెన్షన్‌లు, గృహ నిర్మాణం, రైతులకు మద్దతు, విద్యార్థులకు ప్రోత్సాహకాలు వంటి అంశాలకు నిధులు కేటాయించడాన్ని ప్రస్థావించారు. బీసీలకు విద్యార్థులకు ఉచిత కోచింగ్, జనరిక్ మెడికల్ షాపులు, మినీ డెయిరీలు, క్రెడిట్ సొసైటీలు ఏర్పాటు, బీసీలు నామినేటెడ్ పోస్టుల్లో, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కొనసాగిస్తోందన్నారు. పరిపాలనా చర్యలు భాగంగా 2025 బడ్జెట్‌లో గత ప్రభుత్వం కంటే అధిక నిధులను బీసీలకు కేటాయించారని మంత్రి వివరించారు.

బీసీలకు ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో బీసీ చట్టం ఏర్పాటుచేసి బీసీల కోరికను నెరవేర్చాలని కోరారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోని కూడా అర్బన్ ఏరియాలో బీసీ భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు. చదువులు పూర్తి చేసుకున్న వారి ఆకాంక్ష మేరకు వివిధ రంగాలలో వారికి బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రతి జిల్లాలో బీసీల సమస్యలు పరిష్కారం కోసం బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టం, జిల్లా బీసీ అధికారులు పాల్గొనే విధంగా సమావేశాలు అధికారికంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చదువులు పూర్తి చేసుకున్న బీసీ యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రకటించాలన్నారు. కుటీర పరిశ్రమ మరియు చిన్న తరహా పరిశ్రమలు స్థాపన కోసం బీసీలకు భారీగా సబ్సిడీ లోన్లు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలను ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్లనరసింపహ యాదవ్ వివరించారు. బీసీలకు అండగా సీఎం చంద్రబాబు పాలన సాగుతోందని యాదవ్ వెల్లడించారు. బీసీల సంక్షేమానికి చిత్తశుద్ధితో పథకాలు అమలు చేస్తున్న కూటమి పాలనకు బీసీలంతా మద్దతుగా నిలవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు మరింత ప్రోత్సాహం కలిగించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పట్టు సడలని రీతిలో పని చేయాలని పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కరించుకుంటూనే ప్రత్యర్థులు కంటకనిపెట్టి దీటుగా నిలబడాలన్నారు.

# రాజకీయాలను ఇంతలా దిగజార్చేస్తారా

## భరత్ రామ్ తీరుపై అర్బన్ ఎమ్మెల్యే వాసు ఆవేదన



రాజమహేంద్రవరం అర్బన్, (చైతన్యరథం): రాజకీయ విలువలు తగ్గిపోతున్నాయని రాజమహేంద్రవరం అర్బన్ ఎమ్మెల్యే వాసు ఆవేదన వ్యక్తం చేశారు. మరీ ఇంతలా రాజకీయాలను దిగజారేస్తారా అని అయన వాపోయారు. కల్పిత వీడియోలు... ఆడియోలు తీసుకువచ్చి రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే వాసు మండిపడ్డారు. అసలు ఆ ఆడియోలో ప్రస్తావించిన ఆ ఎమ్మెల్యేఎవరు, నగరంలో ఎన్ని మద్యం షాపులు ఉన్నాయి, వాటి పని తీరు ఏంటనే విషయాలను చూసుకోకుండా కొంతమంది దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలు ఇవన్నీ నిశితంగా గమనిస్తున్నారని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఇటువంటి రాజకీయాలు చేసే 2024లో దెబ్బతిన్నారని ఆయన పేర్కొంటూ, ఇదే కొనసాగితే, 2029లో కూడా దెబ్బతింటారని ఆయన హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చి 15 నెలల్కొందని, తాము మాట్లాడుతున్న తీరు... గత ఐదేళ్లూ వైకాపా వారు మాట్లాడిన తీరు ఎలా ఉందో ప్రజలందరూ భేరీజు వేసుకుంటున్నారని ఎమ్మెల్యే వాసు అన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుని, తనను హేయమైన పదజాలంతో వ్యాఖ్యలు చేసారని, చివరకు చిన్న పిల్ల వాడ్కైన తన కుమారుడిని కూడా రాజకీయాల్లోకి లాగారని ఆయన గుర్తు చేశారు. అయితే భరత్ రామ్ తండ్రి మార్గాని నాగేశ్వరరావుది కూడా తన తండ్రి వయస్సు కాబట్టి ఆయన్ను తాను ఇప్పుడూ ఎప్పుడూ కూడా చాలా గౌరవంగానే సంబోధిస్తానని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేసారు. నగరంలోని 42 డివిజన్లలో తమ పార్టీ జెండాలు మోసే కార్యకర్తలు తనకు ఎప్పుడూ అండగా ఉంటారని, అందుకే తనకు బలం ఉందని ఆయన అన్నారు. ఏ వార్డో అతనే చెబితే తన క్యాడర్‌తో వస్తాను... భరత్ రామ్ తన క్యాడర్‌తో వస్తే ఎవరి దమ్ము ఏంటో తేల్చుకుందామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సవాల్ విసిరారు. కోటి సంతకాల సేకరణ కోసం మనిషికి రూ. 100 ఇచ్చి తెచ్చుకునే నాయకత్వం భరత్ రామ్‌ది అని... తాను ఇచ్చిన పిలుపునకు ఎందుకు, ఏంటని అడగకుండానే వేలాదిగా తరలి వచ్చే క్యాడర్ తనకుందని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేశారు.



విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి భోగాపురం ఎయిర్పోర్ట్‌ను సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు.




# గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యం

## కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు వెల్లడి

తాళ్లపూడి, (చైతన్యరథం): రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని వేగేశ్వరపురం ఆర్ఎస్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. మార్కెటింగ్ శాఖకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించి, తేమశాతం తెలిపే యంత్రాన్ని పరిశీలించారు. అనంతరం ధాన్యంలోడు కలిగిన లారీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీరామచౌదరి, ఉపాధ్యక్షురాలు మంగామణి తెదేపా, భాజపా నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# మళ్లీ వస్తున్న వర్షాలు

అమరావతి, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతానికి అనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో బుధవారం కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు తెలిపారు. ఎల్లుండి నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఆకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు చెట్ల కింద నిల్చోవద్దని సూచించారు.



# కార్తీక లక్ష దీపోత్సవాన్ని విజయవంతం చేయండి

**నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పిలుపు**



నెల్లూరు, (చైతన్యరథం): నగరంలోని వీఆర్సీ మైదానంలో ఈ నెల 6, 7, 8 తేదీల్లో జరిగే కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతులు కోరారు. మంగళవారం వీఆర్సీ మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఇప్పటివరకు 80 -85 శాతం పనులు పూర్తయ్యాయనీ, చివరి దశ పనులు మాత్రమే మిగిలాయన్నారు. యాగశాల, మెయిన్ స్టేజీ, నమూనా ఆలయాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని చెప్పారు. అన్ని పనులు పూర్తి చేసేలా లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు పనిచేస్తున్నారని చెప్పారు. కార్తీక మాసంలో వెలిగించే దీపాలు మన జీవితాల్లో చీకట్లను తొలగిస్తాయని, కార్తీక మాసం ఫలాలను ప్రజలందరికీ చేర్చాలి అన్న ఒక మంచి ఉద్దేశంతో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. భక్తులు మహాశివుడికి అభిషేకం చేసుకునేలా అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. భక్తులు ఒక ఆధ్యాత్మిక సంతృప్తితో ఇక్కడ కార్తీక దీపాలు వెలిగించి స్వామివార్లను దర్శనం చేసుకుని వెళ్లాలన్నదే తమ ఆకాంక్ష అని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భగవంతుడి ఆశీస్సులు అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోడూరు కమలాకర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, బెజవాడ వంశీ రెడ్డి, వీరేంద్ర నాయుడు, కార్తీక మాస లక్ష దీపోత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరులో కార్తీక దీపోత్సవానికి సిద్ధమవుతున్న వేదిక

# అమరాపురంలో వక్క మార్కెట్ ఏర్పాటుకు కృషి

**మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వెల్లడి**



మడకశిర, (చైతన్యరథం): అమరాపురం మండలంలోని హేమావతి గ్రామ పంచాయతీ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు రాజు అన్నారు. హేమావతి గ్రామంలో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే హేమావతి గ్రామాభివృద్ధిపై చర్చించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్‌కు అధికారులు నివేదిక సమర్పించారు. గ్రామ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు త్వరగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఎమ్మెల్యే రాజు కోరారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నుండి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు.

**వక్క మార్కెట్‌కు స్థలం పరిశీలన :** అమరాపురం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్. ఎమ్మెల్యే మండలంలో వక్క మార్కెట్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. వక్క మార్కెట్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. వక్క మార్కెట్‌కు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని కలెక్టర్ ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసరమూర్తి, నియోజకవర్గ మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తి, అమరాపురం సింగిల్ విండో అధ్యక్షులు గణేష్, రోళ్ల సింగింల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల కన్వీనర్, పార్టీ నాయకులు, వక్క రైతులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**గ్రీవెన్స్ సెలలో దయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

వింజమూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ఎల్లప్పుడూ ప్రజలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను విని పరిష్కరిస్తున్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఫిర్యాదులు, వ్యక్తిగత సమస్యలు, గ్రామ స్థాయిలో ఎదురయ్యే అభివృద్ధి సమస్యలు వంటి వాటిని సీరియస్‌గా పరిగణించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు చేపడుతున్నారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల మనసుల్లో నిజమైన ప్రజా సేవకుడిగా గుర్తింపు పొందుతున్నారు.

# సామాన్య ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించండి

**రైల్వే డివిజన్ కమిటీ సమావేశంలో కేంద్రమంత్రి రామోహన్నాయుడితో కలిసి పాల్గొన్న ఎంపీ కలిశెట్టి**



విజయనగరం, (చైతన్యరథం): ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలోని ఎంపీలతో కలసి విశాఖపట్నం నోవోటల్ హెూటల్లో వాల్తేర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఆధ్వర్యంలో, ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ అధ్యక్షతన జరిగిన డివిజనల్ కమిటీ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రైల్వే పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రమేష్‌తో పాటు, రాజ్యసభ ఎంపీలు, గౌరవ లోక్‌సభ ఎంపీలు, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ విజయనగరం రైల్వే స్టేషన్‌లో ఒకటో నెంబర్ ఫ్లాట్‌ఫారమ్‌పై సాధారణ వేచివుండే హాల్ ఏర్పాటు చేయడం అత్యవసరమని వివరించారు. మూడు, నాలుగుల్లో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కి హాల్ట్ ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. ప్లాట్‌ఫారంలపై నిలిచిపోయిన పనులు, షెడ్ల నిర్మాణం, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పన వంటి పనులు వేగవంతం చేయాలన్నారు.

భువనేశ్వర్, తిరుపతి మధ్య నడుస్తున్న వారానికొకసారి రైళ్లను ప్రతిరోజూ నడపాలని, చీపురుపల్లి స్టేషన్‌లో హాల్ట్ ఇవ్వాలని, శబరిమలకు వెళ్ళే అయ్యప్ప మాలధారుల వంటి ప్రయాణికుల సౌకర్యార్థం వాల్తేరు జోన్ నుండి అదనపు స్పెషల్ రైళు నడపాలన్నారు. బొబ్బిలి స్టేషన్‌లో సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ధ్వంసమైన బొబ్బిలి మెయిన్ రోడ్ నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లే రహదారి పూర్తిగా తక్షణమే మరమ్మతు చేయాలన్నారు. బొబ్బిలి స్టేషన్‌లో ఎస్కలేటర్లు ఏర్పాటు చేయాలన్నారు. సాలూరు లైన్‌లో విద్యుత్ పనులు పూర్తయ్యాయని, విశాఖపట్నం సాలూరు మధ్య డెమో రైలు నడపాలని, బొబ్బిలి స్టేషన్‌లోని ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ విస్తరణ, రోడ్డు రైల్వే వినియోగదారుల భద్రత కోసం తక్షణ చర్య అవసరమని, డోంకిని వలస ఫుట్ ఓవర్ బ్రిడ్జ విస్తరణ, వాహన రద్దీ తగ్గించడానికి లెవెల్ క్రాసింగ్ వద్ద వేచివుండే సమయం తగ్గించడానికి,

డోంకిని వలస స్టేషన్ సమీపంలోని కాలువపై కల్వర్ట్ నిర్మాణానికి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇవ్వాలన్నారు.

మల్లంపేట గ్రామం, బొబ్బిలి పట్టణం మధ్య ఉన్న పాదచారుల వంతెన తిరిగి నిర్మించాలన్నారు. చీపురుపల్లి స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్, ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్, యశవంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్–తిరుపతి ఎక్స్‌ప్రెస్‌కు స్టాపేజీలు ఇవ్వాలి. జీ సిగడం స్టేషన్‌లో బ్రహ్మపూర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ ఇవ్వాలని కోరారు. తిరుమల ఎక్స్‌ప్రెస్, గోదావరి ఎక్స్‌ప్రెస్‌లను విజయనగరం వరకు పొడిగించాలన్నారు. విజయనగరం, బొబ్బిలి, శ్రీకాకుళం రోడ్ ప్రాంతాల్లో సరకు రవాణా సదుపాయాల అభివృద్ధి ద్వారా స్థానిక పరిశ్రమలు మరియు వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ఇవ్వాలని, భువనేశ్వర్ నుండి బయలుదేరే రైళ్లలో అదనపు స్లీపర్ బోగీలు జతచేయడం ద్వారా మధ్యతరగతి , తక్కువ ఆదాయ వర్గ ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం ఇవ్వవచ్చని తదితర అంశాలపై చర్చించారు.

# రాయచోటిలోనే అన్నమయ్య జిల్లా కేంద్రం

## జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో మంత్రి మండిపల్లి వెల్లడి




రాయచోటి, (చైతన్యరథం): కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం మధ్యాహ్నం జరిగిన అన్నమయ్య జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో విచ్చేసిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి రోడ్లు రహదారుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, అన్నమయ్య జిల్లా, ఎస్పీ ధీరజ్ కునిబిల్లి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కొనసాగుతుందని రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అన్ని రంగాలలో అన్నమయ్య జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామని తెలిపారు. ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజులలో అన్నమయ్య జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తీరుతామని అధికారులకు మీడియా మిత్రులకు తెలిపారు.



# గండికోట బ్యాక్‌వాటర్ సమస్య పరిష్కారం

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఆది, కలెక్టర్ చెరుకూరి

జమ్మలమడుగు, (చైతన్యరథం): ముద్దనూరు మండలం శెట్టివారి పల్లె, కోడికాండ్ల పల్లె గ్రామాలను జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జమ్మలమడుగు నియోజవర్గం శాసనసభ్యుడు ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి, సందర్శించారు. ఆ గ్రామాల ప్రజలు గండికోట రిజర్వాయర్ బ్యాక్ వాటర్ తమ గ్రామాలను చుట్టూ ముడుతున్నాయని తమ గ్రామాల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో సాయిశ్రీ, మండల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలకు ప్రాధాన్యత

## రాయచోటి టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



రాయచోటి, (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశ అనంతరం స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్‌లో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి రోడ్లు రహదారుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రవాణా క్రీడలు, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ నియోజకవర్గంలోనే పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బలోపేతం చేసి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తానన్నారు. ఇంచార్జ్ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజులలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యకర్తల కోసం పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఇంచార్జ్ జగన్మోహన్రాజు, డీసీఎంఎస్ చైర్మన్, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు, టీడీపీ సీనియర్ నాయకులు గాజుల ఖాదరుబాషా, బోనమల ఖాదర్‌వలీ, రాయచోటి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సాయం చెక్కుల పంపిణీ

మార్కాపురం, (చైతన్యరథం): ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో జాయిన్ అయి చికిత్స తీసుకొని ఆర్థిక పరిస్థితి బాగాలేక గౌరవ మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డిని కలిసి సీఎం సహాయ నిధికి అప్లై చేసిన మీదట మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి సతీమణి వసంత లక్ష్మి వారికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను పొదిలి టౌన్ లో స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి అందజేసి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొదిలి తెలుగుదేశం పార్టీ నాయకురాలు షేక్ షేహనాజ్ ఇటీవల కాలికి శస్త్ర చికిత్స తీసుకొన్న నేపథ్యంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి వారిని పరామర్శించి ఆప్యాయంగా ఆప్యాయంగా పలకరించి ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం పొదిలి తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడసతీమణిని వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులపై వాకాబు చేసి ఆప్యాయంగా పలకరించారు. సీఎం సహాయనిధి చెక్కులు పొందిన వారిలో బోట్ల శ్రీనివాసు రావుకు 40,000 రూపాయలు. బొప్పరాజు ముసలయ్య 42,500 రూపాయలు. అయినబత్తిన లక్ష్మి గారికి 1,09,051 రూపాయలు. చేజ శ్రీను గారికి 20,993 రూపాయలు. సింగంశెట్టి కోమలికి 20,000 రూపాయలు. కనుమల్ల రఘు క్రాంతి కుమార్‌కి 31,214 రూపాయలు. గుజ్జుల నాగిరెడ్డి గారికి 58,000 రూపాయలు. షేక్ కరిష్మాకి 25,655 రూపాయలు. కట్టా సీతమ్మకు 41,870 రూపాయలు. ఉమ్మక సురేంద్ర గారికి 72,283 రూపాయలు. 11. ఉప్పు శ్రీనివాస్‌కు, 1,61,652 రూపాయలు. 12. గొంగటి సువర్ణకు 42,450 రూపాయలు ఉన్నారు.

## తిరుమల శ్రీవారికి వెండి గంగాళం విరాళం



తిరుమల, (చైతన్యరథం): తిరుమల శ్రీవారికి మంగళవారం వెండి గంగాళం విరాళంగా అందింది. హైదరాబాద్కు చెందిన ఒక్కారెడ్డి శ్రీనివాసులు రెడ్డి అనే భక్తుడు శ్రీవారికి మంగళవారం ఉదయం రూ. 30 లక్షలు విలువైన 22 కేజీల వెండి గంగాళాన్ని విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ముందు తితిదే అధికారులకు అందజేశారు.

# నీటి సమస్య లేకుండా చూడండి


## హంద్రీనీవా సుజలస్రవంతి పంప్ హౌస్ ను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే



మడకశిర, (చైతన్యరథం): మడకశిర మండలం, మన్నూర్ గ్రామంలో చెరువు, హంద్రీనీవా సుజలస్రవంతి పంప్ హౌస్‌ను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌తో కలిసి స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు రాజు పరిశీలించారు. చెరువు సామర్థ్యం, పంపు హౌస్ పనితీరుపై సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మడకశిర నియోజకవర్గానికి అవసరమైన నీటిని అందించేందుకు చెరువును బలోపేతం చేయాలని, తదనుగుణంగా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పంపుహౌస్‌లోని మోటార్లు, వాటి పనితీరును ఎమ్మెల్యే రాజు, జిల్లా కలెక్టర్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అధికారులు పరిశీలించారు. పంప్ హౌస్ నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని పంప్ హౌస్ నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో అధికారులతో కలసి పలు అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



## హిందుజా గ్రూప్ ఛైర్మన్ కన్నుమూత

న్యూఢిల్లీ: ప్రముఖ వ్యాపార సంస్థ హిందుజా గ్రూప్ ఛైర్మన్ గోపీచంద్ పి.హిందుజా కన్నుమూశారు. ఆయన వయస్సు 85 సంవత్సరాలు. లండన్‌లోని ఆసుపత్రిలో ఆయన తుది శ్వాస విడిచినట్లు కుటుంబవర్గాలు తెలిపాయి. హిందుజా సోదరులలో అగ్రజుడైన గోపీచంద్ చాలా కాలంగా అస్వస్థతతో ఉన్నారు. వాణిజ్య వర్గాల్లో 'జీపీ'గా పేరుపొందిన ఆయన హిందుజా కుటుంబంలో రెండో తరానికి చెందిన వారు. 2023 మేలో తన సోదరుడు శ్రీచంద్ మరణానంతరం గ్రూప్ సంస్థలకు ఛైర్మన్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. గోపీచంద్‌కు భార్య సునీత, కుమారుడు సంజయ్, ధీరజ్‌లు ఉన్నారు. గోపీచంద్ 1959లో ముంబై జైహింద్ కాలేజీలో గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. 1959లో ఫ్యామిలీ బిజినెస్‌లో చేరారు. ఇండో-మిడిల్ ఈస్ట్ ట్రేడింగ్ ఆపరేషన్ల విషయంలో కీలకంగా వ్యవహరించారు.

## పట్టించుకోవడం లేదని బాలికపై ఆకతాయి కాల్పులు

- దేశ రాజధానిలో ఘటన
- నిందితుడి కోసం గాలింపు చర్యలు



దేశ రాజధాని ఢిల్లీకి సమీపంలోని ఫరీదాబాద్ నగరంలో ఒక దుండగుడు పట్టపగలు, నడిరోడ్డుపై 17 ఏళ్ల బాలికపై కాల్పులు జరిపాడు. కొన్ని రోజులుగా బాధిత బాలికను జతిన్ అనే దుండగుడు వెంబడిస్తున్నాడు. ప్రేమిస్తున్నానని వేధిస్తున్నాడు. ఆ బాలిక పట్టించుకోకపోవడంతో ఈ దాడికి తెగబడ్డాడు. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. ఆ బాలిక ప్రస్తుతం హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. ఆ బాలిక తరచూగా లైబ్రరీకి వెళ్తుందనే విషయం తెలుసుకున్న జతిన్ సోమవా రం సాయంత్రం మాటు వేశాడు. లైబ్రరీ బయట నాటు తుపాకీ పట్టుకుని కూర్చున్నాడు. బాధిత బాలిక తన స్నేహితులతో కలిసి లైబ్రరీ నుంచి బయటకు వచ్చి ఇంటికి వెళ్తోంది. ఆ సమయంలో జతిన్ సంచిలోని తుపాకీ తీసి బాలికపై రెండు సార్లు కాల్చి అక్కడి నుంచి పారిపోయాడు. ఒక బుల్లెట్ ఆమె భుజంలోకి, మరో బుల్లెట్ ఆమె పొట్టలోకి వెళ్లి గాయపరిచాయి. స్థానికులు వెంటనే ఆమెను హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని హాస్పిటల్‌లోని బాలిక స్టేట్‌మెంట్ తీసుకున్నారు. తనపై కాల్పులు జరిపిన వ్యక్తి తనకు తెలుసని, ఎన్నో రోజుల నుంచి తనను అనుసరిస్తూ ఇబ్బంది పెడుతున్నాడని పోలీసులకు బాలిక తెలిపింది. కాల్పులు జరిపిన అనంతరం నిందితుడు ఆయుధాన్ని సంఘటన స్థలంలోనే వదిలి వెళ్లి పోయాడని పోలీసులు తెలిపారు. ఆ ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు.



## ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను నిరసిస్తూ కోల్‌కత్తా వీధుల్లో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం మమతాబెనర్జీ దీనికి నాయకత్వం వహించారు.

# బీహార్‌లో ముగిసిన తొలిదశ ప్రచారం

### రేపటి పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



బీహార్ అసెంబ్లీ తొలిదశ ఎన్నికల ప్రచార గడువు నేటితో ముగిసింది. 18 జిల్లాల్లోని 121 అసెంబ్లీ స్థానాలకు గురువారం (నవంబర్ 6న) పోలింగ్ జరగనుంది. అధికార ఎన్డీయే, విపక్ష మహాగఠబంధన్లకు చెందిన స్టార్ క్యాంపెయినర్లు, సీనియర్ నేతలు చివరి రోజు ముమ్మర ప్రచారం నిర్వహించారు. జేపీ నడ్డా, రాజ్నాథ్ సింగ్, యోగి.. రాహుల్గాంధీ, తేజస్వీ యాదవ్ సహా ఆయా పార్టీల అగ్ర నేతలు విస్తృత పర్యటనలతో ప్రచారాన్ని హోరెత్తించారు. భోజ్‌పూర్, గయాలో భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ స్టార్ క్యాంపెయినర్, రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్.. వైశాలి, పట్నా, సహర్సా, ముంగేర్ జిల్లాల్లో పర్యటించారు. దర్భంగా, ఈస్ట్ చంపారన్, వెస్ట్ చంపారన్ జిల్లాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ దర్భంగాలో ఏర్పాటు చేసిన రోడ్ షోకు భారీ సంఖ్యలో జనాలు హాజరయ్యారు. మరోవైపు భాజపా-ఎన్డీయే మహిళా కార్యకర్తలతో నమో యాప్‌లో ప్రధాని మోదీ మాట్లాడారు. బీహార్ తన ప్రచార సభల్లో రికార్డు స్థాయిలో మహిళలు పాల్గొన్నారని చెప్పారు. మహాగఠ్ బంధన్ తరపున కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్, ఇతర నేతలు గయా, ఔరంగా బాద్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. సుల్తాన్పూర్, బెగుసరాయ్, ముజఫ్ ర్‌పూర్, వైశాలీ జిల్లాల్లో మహాగఠ్ బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్ సుడిగాలి పర్యటనలు చేశారు. గయాలో సమాజ్వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పొల్గొని విపక్ష కూటమికి మద్దతుగా ప్రచారం చేపట్టారు. బీహార్ మొత్తం 243 శాసనసభ స్థానాలకు రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 6న తొలిదశ, 11వ రెండో దశ పోలింగ్.. 14వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# ఛత్తీస్‌గఢ్‌లో ప్యాసింజర్, గూడ్స్ రైళ్ల ఢీ

- పలువురి మృతి
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- బిలాస్‌పూర్ జిల్లాలో ప్రమాదం



జైరామ్‌నగర్: ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. జైరామ్‌నగర్ స్టేషన్ సమీపంలో గూడ్సు రైలును ప్యాసింజర్ రైలు ఢీకొనడంతో పలువురు మృతి చెందగా, కొందరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కోర్బా ప్యాసింజర్ రైలు గూడ్సు రైలును ఢీకొనడంతో ప్యాసింజర్ రైలు మొదటి బోగీ గూడ్సు రైలుపైకి ఎక్కినట్టు ఘటనా స్థలికి చెందిన వీడియోల్లో తెలుస్తోంది. ఘటన జరిగిన వెంటనే పెద్దఎత్తున జనం అక్కడికి చేరుకున్నారు. అధికారులు హుటాహుటిన సహాయక కార్యక్రమాలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

# గ్యాంగ్ రేప్ నిందితులపై పోలీసుల కాల్పులు

### కోయంబత్తూర్‌లో ముగ్గురు అరెస్ట్





తమిళనాడు: కోయంబత్తూరు గ్యాంగ్ రేప్ కేసులో నిందితులు అరెస్ట్ అయ్యారు. విమానాశ్రయం సమీపంలో ఆదివారం మహిళా కళాశాల విద్యార్థినిని కిడ్నాప్ చేసి లైంగికంగా దాడి చేసినందుకు ఈ ముగ్గురు వ్యక్తులను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తెల్లవారు జామున నిందితుల జాడ కనిపెట్టిన పోలీసులు.. వారిని పట్టుకునేందుకు వెళ్లారు. పోలీసులు వస్తున్నట్లు తెలుసుకున్న నిందితులు తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పారిపోతున్న నిందితుల కాళ్ల మీద పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చింది. అనంతరం తవాసి, కార్తీక్, కాళీశ్వరన్‌లను అదుపులోకి తీసుకుని, అనంతరం చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాగా, కోయంబత్తూరులోని ఒక ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న బాధిత విద్యార్థిని ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో తన బాయ్ ఫ్రెండ్‌తో కలిసి కారులో కూర్చుని ఉంది. అది చూసిన ముగ్గురు నిందితులు వారితో ఘర్షణకు దిగారు. బాధితురాలి స్నేహితుడ్ని తీవ్రంగా కొట్టి..అనంతరం ఆమెను కిడ్నాప్ చేసి బలవంతంగా వేరే ప్రదేశానికి తీసుకెళ్లి లైంగికంగా వేధించారు. కొంచెం సేపటికి తేరుకున్న బాధితురాలి బాయ్ ఫ్రెండ్ పోలీసులకు ఫోన్ చేశాడు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి నిందితుల్ని పట్టుకున్నారు. నిందితులను వెతకడానికి ఏడు ప్రత్యేక బృందాలు గాలింపు జరిపి రెండు రోజుల్లో వారిని కటకటాలవెనక్కి నెట్టాయి. ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

## అప్పట్లో మ్యాచ్‌కు రూ.1000..

భారత మహిళల క్రికెట్ జట్టు వన్డే ప్రపంచ కప్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. తొలిసారి చాంపియన్‌గా అవతరించిన టీమ్ ఇండియాకు బీసీసీఐ రూ.51 కోట్ల నజరానా ప్రకటించింది. అంతేకాకుండా భారత జట్టుకు ప్రైజ్‌మనీ కింద ఐసీసీ నుంచి రూ.39.87 కోట్లు దక్కనున్నాయి.



ప్రస్తుత పరిస్థితి ఇలా ఉంటే కొన్నేళ్ల క్రితం భారత మహిళా క్రికెటర్లకు మ్యాచ్ ఫీజులు కూడా లేవని దిగ్గజ బ్యాటర్ మిథాలి రాజ్ ఈ ఏడాది ఆరంభంలో ఓ ఇంటర్వ్యూలో అన్నారు. అప్పటితో పోలిస్తే ఇప్పుడు పరిస్థితి చాలా మారిందని ఆమె గుర్తు చేసుకున్నారు. భారత మహిళా క్రికెటర్లకు ఇప్పుడు అందుతున్న భారీ పారితోషకాలు, విలాసవంతమైన సౌకర్యాల నేపథ్యంలో గతంలో మిథాలి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఆ ఇంటర్వ్యూలో మిథాలి మాట్లాడుతూ...ఒకప్పుడు మాకు వార్షిక కాంట్రాక్టులు, మ్యాచ్ ఫీజులు లేవు. 2005 మహిళల ప్రపంచ కప్ లో మేము రన్నరప్‌గా నిలిచినప్పుడు మాకు ప్రతి మ్యాచ్‌కు రూ.1,000 ఇచ్చారు. అది కూడా ఆ టోర్నమెంట్ వరకే. లేకపోతే మాకు మ్యాచ్ ఫీజులు లేవు. అప్పట్లో మహిళల క్రికెట్ నుంచి వచ్చే ఆదాయం తక్కువ. కాబట్టి మేం మ్యాచ్ ఫీజులు ఎక్కడి నుంచి పొందాలి? మహిళల క్రికెట్ అసోసియేషన్ బీసీసీఐలో విలీనం అయిన తర్వాత ఈ మ్యాచ్ ఫీజులు, వార్షిక కాంట్రాక్టులు ప్రారంభమయ్యాయి. మొదట మాకు సిరీస్‌కు ఇంత అని ఇచ్చేవారు. తర్వాత ఒక్కో మ్యాచ్‌కు వేతనం చెల్లించారు. ప్రస్తుతం పురుషుల జట్టుతో సమానంగా మహిళల టీమ్‌కు వేతనాలు ఇస్తున్నారని మిథాలి రాజ్ ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

1973 నుంచి 2006 వరకు భారత్‌లో మహిళల క్రికెట్ కార్యకలాపాలను ఉమెన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూసీఏఐ) పర్యవేక్షించేది. నవంబర్ 2006లో ఇది బీసీసీఐలో విలీనం అయింది. గతంలో పురుష క్రికెటర్లతో పోలిస్తే మహిళా క్రికెటర్ల వేతనాలు తక్కువగా ఉండేవి. అక్టోబర్ 2022 నుంచి పురుషుల, మహిళల జట్లకు సమాన మ్యాచ్ ఫీజులు ఇస్తున్నారు. ఒక్కో ప్లేయర్‌కు టెస్టు మ్యాచుకు రూ.15 లక్షలు, వన్డే మ్యాచుకు రూ.6 లక్షలు, టీ20 మ్యాచుకు రూ.3 లక్షల మ్యాచ్ ఫీజు చెల్లిస్తున్నారు.

## ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీ..

### భారత్ ఏ జట్టులో సూర్యవంశీ

ఖతార్ వేదికగా నవంబర్ 14 నుంచి ఆసియా కప్ రైజింగ్ స్టార్స్-2025 టోర్నీప్రారంభం కానుంది. దీనికి సంబంధించి 15 మంది సభ్యులతో కూడిన భారత్ ఏ జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఇందులో ఐపీఎల్ టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ చోటు దక్కించుకున్నాడు.అలాగే నేహాల్ వధేరా,నమన్ ధీర్, అశుతోశ్ శర్మ, గుర్జప్రీత్ సింగ్, విజయ్‌కుమార్ వైశాఖ్ స్థానంసంపాదించుకున్నారు.జితేశ్ శర్మ కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. భారత ఏ జట్టు తన తొలి మ్యాచ్‌ను నవంబర్ 14న యూఏఈతో ఆడ నుంది. అలాగే పాకిస్థాన్ ఏతో 16న, ఒమన్‌తో 18న తల పడనుంది. ఆసియా కప్ రైజింగ్ స్టార్స్. భారత్ ఏ స్క్వాడ్: ప్రియాంశ్ ఆర్య, వైభవ్ సూర్యవంశీ, నేహాల్ వధేర, నమన్ ధీర్ (వైస్ కెప్టెన్), సూర్యాంశ్ షెడ్గే, జితేశ్‌శర్మ(కెప్టెన్,వికెట్ కీపర్),రమణ్ దీప్‌సింగ్,హర్ష్ దూబె, అశుతోశ్ శర్మ, యశ్ ఠాకూర్, గుర్జప్రీత్ సింగ్, విజయ్‌కుమార్ వైశాఖ్, యుధ్వీర్ సింగ్ చరక్,అభిషేక్ పోరెల్(వికెట్ కీపర్), సుయాంశ్ శర్మ

స్టాండ్ బై: గుర్నూర్ సింగ్ బ్రార్,కుమార్ కుశాగ్ర తనుష్ కోటిన్, సమీర్ రిజ్వీ, షేక్ రషీద్.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన సూర్యవంశీ పేరు మారు మోగిన విషయంతెలిసిందే.అతడు ఏమాత్రం బెరుకు లేకుండా ఆడి ఏడు ఇన్నింగ్స్‌లో 252 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ, హాఫ్ సెంచరీ ఉన్నాయి. టీమ్ ఇండియా అండర్-19 జట్టులో కూడా అద్భుతాల చేశాడు. ఇంగ్లాండ్‌పై 52 బంతు ల్లోనే రికార్డ్ సెంచరీ నమోదు చేశాడు. ఆస్ట్రేలియా పై 86 బంతుల్లో 113 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు.

# బ్రాండ్ రాణులు!

## - వరల్డ్ కప్ విజయంతో పెరిగిన బ్రాండ్ విలువ

దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ భారత మహిళా జట్టు ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌లో విజయం సాధించింది. ఫైనల్‌లో సౌతాఫ్రికాను చిత్తు చేసి విశ్వవిజేతగా నిలిచింది.ఈగెలుపుతో టీమిండియా మహిళా క్రికెటర్ల బ్రాండ్ వాల్యూ అమాంతం పెరిగిపోయింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, షెఫాలీ వర్మ,జెమీమా రోడ్రిగ్స్,దీప్తి శర్మ, తదితరుల సోషల్‌మీడియా అకౌంట్లకు ఒక్కసారిగా ఫాలోవర్లు పెరిగిపోయారు. ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో కప్‌ను ముద్దాడిన మరుక్షణం నుంచే.. ప్లేయర్ల బ్రాండ్ వాల్యూ అమాంతం పెరిగిపోయింది. కొత్త ఎండార్స్‌మెంట్లే కాకుండా.. పాత వాటి పెంపు విషయమై కూడా చర్చలు జరిగినట్లు సమాచారం.




### 16 బ్రాండ్‌లకు..

స్మృతి మంధాన.. దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకుంటున్న మహిళా క్రికెటర్. ఇప్పటికే స్మృతి.. రెక్సోనా, డియోడ్రెంట్, నైక్, హ్యుందాయ్, హెర్బా లైఫ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గల్ఫ్ ఆయిల్, పీఎన్‌బీ, మెట్‌లైఫ్ ఇన్సూరెన్స్‌వంటి 16బ్రాండ్‌లకు ప్రచారకర్తగా వ్యవహరిస్తోంది. వీటి ద్వారా ఆమె ఒక్కో బ్రాండ్‌కు రూ.1.5కోట్ల నుంచి రూ.2కోట్ల వరకు సంపాదిస్తున్నట్లు తెలుస్తోంది. జెమీమా రోడ్రిగ్స్.. రెండో సెమీస్‌లో బలమైన ఆస్ట్రేలియాను ఓడించడంలో కీలక పాత్ర పోషించింది. 127 పరుగులతో అజేయమైన సెంచరీ చేసి నాటౌట్‌గా నిలిచింది. చివరి వరకు క్రీజులో నిలబడి జట్టును ఫైనల్‌కు చేర్చింది. ప్రస్తుతం ఆమె బ్రాండ్ వాల్యూ 100శాతం వరకు పెరిగినట్లు తెలుస్తోంది. జెమీమా బ్రాండ్ ఎండార్స్‌మెంట్ ఫీజు.. రూ.75లక్షల నుంచి రూ.1.5కోట్ల వరకు ఛార్జ్ చేస్తున్నట్లు సమాచారం. జెమీమా రెడ్ బుల్, బోట్, సర్ఫ్ ఎక్సెల్‌కు ప్రచారకర్తగా వ్యవహరిస్తోంది.

# కలలు కనడం ఆపొద్దు..




పెద్ద కలలే మనకు ప్రేరణ అని, కలలు కనడం ఎప్పుడూ ఆపవద్దని యువతకు టీమిండియా మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ సూచించింది. హర్మన్ ప్రీత్ నేతృత్వంలోని భారత జట్టు ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్‌ను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఫైనల్‌లో సౌతాఫ్రికాపై 52 పరుగుల తేడాతో విజయం సాధించి దశాబ్దాల నాటి కలను సాకారం చేసుకుంది. ఈ గెలుపులో కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ కీలక పాత్ర పోషించింది. ఈ సందర్భంగా బీసీసీఐ విడుదల చేసిన ఒక వీడియోలో హర్మన్ మాట్లాడుతూ తన బాల్యంలో క్రికెట్ బ్యాట్‌తో ఆడుకున్న రోజులను గుర్తు చేసుకుంది. యువత కలలు కనడం ఎప్పుడూ ఆపొద్దు. నాకు ఊహ తెలిసినప్పటి నుంచి నా చేతిలో ఎప్పుడూ బ్యాట్ ఉండేది. అది మా నాన్న క్రికెట్ కిట్‌లోది. అది చాలా పెద్దగా ఉండని.. ఓ రోజు దాన్ని మా నాన్న చిన్నగా చెక్కి ఇచ్చాడు. మేం దాంతో ఆడుకునే వాళ్లం. టీవీల్లో క్రికెట్ మ్యాచ్ చూసినప్పుడల్లా.. ముఖ్యంగా టీమిండియా ఆడుతున్నప్పుడు నాకూ ఇలాంటి అవకాశం రావాలని కోరుకునే దాన్ని. నిజానికి ఆ సమయంలో నాకు మహిళల క్రికెట్ గురించి కూడా పెద్దగా తెలియదు' అని హర్మన్ వివరించింది.

### కలలు సాకారం చేసుకున్నా..

టీమిండియాకు ఆడాలని నాకు కలగా ఉండేది. నేను అనుకున్నట్లుగానే భారత జట్టులో స్థానం సంపాదించుకున్నా. అలాగే ప్రపంచ కప్ గెలవాలని కల కన్నాను. అది కూడా సాకారం అయింది. ప్రస్తుతం మేం ప్రపంచ ఛాంపియన్లుగా నిలిచాం. అందుకే యువత కలలుకనడం ఎప్పుడూ ఆపొద్దు. కలలు కని వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలి. కొన్ని ఏళ్లుగా ఎదురు చూస్తున్న మా ఆశయం ఈ నాటికి నెరవేరినందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ విషయంలో దేవుడికి కృతజ్ఞతలు అని హర్మన్ తెలిపింది.

### చాలా బాధపడ్డాం..

2017 ప్రపంచ కప్ ఫైనల్ ఓటమి గురించి హర్మన్ తన అనుభవాలను పంచుకుంది. 2017 ప్రపంచ కప్ ఫైనల్‌లో 9పరుగులతో ఓడిపోయాం. అసలు అది ఎలా జరిగిందో కూడా మాకు అర్థం కాలేదు. దీంతో మేం చాలా బాధ పడ్డాం. కానీ స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత భారత అభిమానుల నుంచి మాకు సాదర స్వాగతం లభించింది. ప్రస్తుతం అందరి ప్రార్థనలు, ఆశీర్వాదం వల్లే మేం ఈ సారి ప్రపంచ కప్ గెలిచాం. మేం మాత్రమే మ్యాచ్ ఆడలేదు. భారత అభిమానులంతా మాతో కలిసి వరల్డ్ కప్ ఆడి గెలిచారని భావిస్తున్నట్లుగా హర్మన్ పేర్కొంది.

# కొన్నాళ్ల తరువాతే వరల్డ్ కప్ విజయోత్సవ ర్యాలీ

మహిళల వన్డే వరల్డ్ కప్‌ను తొలిసారిగా భారత జట్టు కైవసం చేసుకున్న నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే టీమ్ ఇండియా విజయోత్సవ ర్యాలీ ఇప్పుడే జరిగే అవకాశాలు కనిపించడం లేదు. ఈ విషయాన్ని బీసీసీఐ సెక్రటరీ దేవజ్ సైకియా వెల్లడించారు.




దుబాయ్ లో ఈ నెల 4 నుంచి 7 వరకు ఐసీసీ సమావేశాలు జరగనున్నాయి. ఇవి ముగిసిన తర్వాత, సీనియర్ అధికారులు భారత్‌కు తిరిగి వచ్చిన అనంతరమే విజయోత్సవం నిర్వహించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. దీనిపై

దుబాయ్ బయలుదేరిన సైకియా మంగళవారం ముంబయి ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడుతూ. ప్రస్తుతానికైతే విజయోత్సవ ర్యాలీని ప్లాన్ చేయలేదు. నేను ఐసీసీ సమావేశాల్లో పాల్గొనడం కోసం దుబాయ్ వెళ్తున్నా. ఇంకా చాలామంది అధికారులు కూడా వస్తున్నారు. మేం తిరిగి వచ్చాక... నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అలాగే.. ఆసియా కప్ ట్రోఫీ ఇంకా భారత్‌కు చేరని విషయాన్ని కూడా ఐసీసీ దృష్టికి తీసుకెళతామని సైకియా వెల్లడించారు. మేం ఆసియా కప్ ట్రోఫీ విషయాన్ని ఐసీసీ దృష్టికి తీసుకెళతాం. ట్రోఫీని గౌరవప్రదమైన మార్గంలో తిరిగి తెచ్చుకుంటామనే ఆశాభావంతో ముందుకెళ న్నామని వివరించారు.

పాకిస్థాన్ ప్రేరేపిత తీవ్రవాదులు పహల్గాంపై ఉగ్రదాడి చేసిన తర్వాత ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఆసియా కప్ మ్యాచ్‌ల సందర్భంగా భారత ఆటగాళ్లు.. పాక్ క్రికెటర్లతో కరచాలనం చేయడానికి కూడా ఆసక్తి చూపలేదు. టీమ్ ఇండియా ఫైనల్లో పాకిస్థాన్‌ను చిత్తు చేసి.. ఆసియా కప్ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. అయితే పాకిస్థాన్‌కు చెందిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ చీఫ్ నఖ్వీ నుంచి ట్రోఫీని అందుకునేందుకు భారత ఆటగాళ్లు నిరాకరించారు. నఖ్వీ హుందాగా.. మరొకరితో ట్రోఫీ, మెడల్లను భారత్‌కు అందించే ప్రయత్నం చేయకుండా.. వాటిని తనతోపాటు తీసుకు వెళ్లిపోయాడు. అప్పటినుంచి ఈ వివాదం కొనసాగుతోంది. ఈ విషయమై బీసీసీఐ.. ఆసియా క్రికెట్ కౌన్సిల్‌కు లేఖ సైతం రాసినప్పటికీ సమస్య ఇంకా పరిష్కారం కాలేదు.

# సమాజ సేవకు దక్కిన అత్యున్నత గౌరవం




ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తరపున... స్వచ్ఛంద ప్రజాసేవ, సామాజిక రంగంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా...

## 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు 2025'ను

అందుకున్న నారా భువనేశ్వరి గారు

లండన్ లోని మే ఫెయిర్ హాల్ లో జరిగిన అవార్డుల ప్రదానం కార్యక్రమానికి చంద్రబాబు గారు కూడా హాజరయ్యారు

# సమర్థతకు సమున్నత సత్కారం గోల్డెన్ పీకాక్ అవార్డు అందుకున్న భువనేశ్వరి గారు




## హెరిటేజ్ ఫుడ్స్ కు 'ఎక్స్ లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్' విభాగంలో 'గోల్డెన్ పీకాక్' అవార్డు

హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ హోదాలో అవార్డు అందుకున్న భువనేశ్వరి గారు

చంద్రబాబు గారి సమక్షంలో అవార్డును అందుకున్న భువనేశ్వరిగారు